# శిల్పారామంలో అందుబాటులో హస్త కళ ఉత్పత్తులు





**శేరిలింగంపల్లి,జనవరి 8 (వార్తా ప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ మాదాపూర్ లో గాంధీ శిల్ప బజార్ మేళ ను రీజినల్ డైరెక్టర్,డెవలప్మెంట్ అఫ్ కమిషనేర్ హ్యాండీక్రాఫ్ట్స్ లక్ష్మణ్ రావు అట్కూరి,అడీషనల్ డైరెక్టర్ అపర్ణ,శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు,జనరల్ మేనేజర్ నర్సింహులు మేళ ను ప్రారంభించారు.వివిధ రాష్ట్రాలకి చెందిన హస్తకళా ఉత్పత్తుల తో సందర్శకులకు బుధవారం నుండి అందుబా టులో ఉంటారు.నిర్మల విశ్వేశ్వర్ రావు శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. సనాతన నర్తన గీతం, పుష్పాంజలి ,భజమానస,గీతం, చక్కని తల్లికి,రామ గీతం, తాండవ నృత్య కారి,తరంగం, మంగళం అంశాలను ప్రదర్శించారు.ఫోక్ పెయింటింగ్,బస్తర్ ఐరన్ క్రాఫ్ట్,జరి జర్దోసి,జ్యువలరీ, హ్యాండ్ ప్రింటెడ్ డ్రెస్ మెటీరియల్స్,చీరలు ,టెర్రకోట, లేస్ వర్క్,టై , డై,బిద్రీ క్రాఫ్ట్, సీతల్ పట్టి,వెదురు బుట్టలు, సిల్వర్ ఫిలిగ్రి,చెక్క బొమ్మలు మరెన్నో హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి.

# ప్రజల భద్రత మాకు ముఖ్యం

**- మల్కాజిగిరి డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీశైలం**



**మల్కాజిగిరి :జనవరి, 08:(వార్తా ప్రభ** ప్రజల భద్రత తమకు ముఖ్యమని మల్కాజిగిరి డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీశైలం అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ హనుమాన్ పేట సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు కృష్ణారావు , సలహాదారులు ఏ.వీ స్వామి, సి.వీ నరసింహా రావు మల్కాజిగిరి పోలీస్ డిటెక్టీవ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీశైలం, సెక్టార్ ఎస్. ఐ సునీల్ లను కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొండపల్లిలో వృద్ధురాలి దారుణ హత్య

**● 24 గంటలు గడవక ముందే కేసును ఛేదించిన ఇబ్రహీంపట్నం పోలీసులు ● వివాహేతర సంబంధానికి అడ్డు వస్తుందని కన్నతల్లిని కడతేర్చిన కన్న కూతురు ● వృద్ధురాలి హత్య కేసులో కుమార్తె, ఆమె ప్రియుడి అరెస్టు**





**ఇబ్రహీంపట్నం, జనవరి 8 (వార్తా ప్రభ ప్రతినిధి):–** వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏడీసీపీ జి.రామకృష్ణ కేసు వివరాలను వెల్లడించారు. కొండపల్లి ఖిల్లా రోడ్డులోని చంద్రన్న కాలనీ (గుంట క్వారీ)లో కుంచాల ఎస్తేరు అలియాస్ చెంచమ్మ ఒంటరిగా ఉంటోంది. ఈమె భర్త యోహాను ఏడాది క్రితం మృతి చెందాడు. ఎస్తేరు రెండో కుమార్తె బత్తుల జీవమణి (38) భర్తను వదిలేసి షేక్ నాగూర్ వలీ (24)తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలిసిన తల్లి ఎస్తేరు కుమార్తెను వివాహేతర సంబంధం మానుకోవాలని పలుమార్లు హెచ్చరించింది. పద్ధతి మార్చుకోని జీవమణి తన వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుండటంతో మందలిస్తూ ఉండేది. ఈ క్రమంలోనే ఈ నెల 6వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో జీవమణి ఇంటికి హతురాలు ఎస్తేరు వెళ్లి పద్ధతి మార్చుకోకపోతే కుటుంబ పరువు పోతుందని మందలించింది. దీంతో జీవమణి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకోగా తల్లి ఎస్తేరు చుట్టుపక్కల వారితో జీవమణి వివాహేతర సంబంధం పెట్టుకున్న విషయం చెబుతూ కేకలు వేసింది. దీంతో ఆగ్రహంతో రగిలిపోయిన జీవమణి ప్రియుడు షేక్ నాగూర్ వలీ ఇంటికి వళ్లి తన తల్లి గురించి చెప్పింది. తన తల్లి బతికి ఉంటే అల్లరి చేస్తుందని, ఆమె లేకపోతే సుఖంగా ఉండొచ్చని ఇద్దరు కలిసి ఆమెను చంపాలని నిర్ణయించుకున్నారు. అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో జీవమణి నాగూర్ వలీ కలిసి ఎస్తేరు ఇంటికి వచ్చి తమ వివాహేతర సంబంధం గురించి ఎందుకు అల్లరి చేస్తున్నావని ఆమెతో గొడవ పడ్డారు. వరండాలో నిలబడి ఉన్న ఎస్తేరుపై పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న రోకలిబండతో తలపై, నుదుటిపై మోదారు. దీంతో ఆమె వరండాలోని సిమెంట్ రాయిపై పడిపోయింది. నిందితులిద్దరూ ఆమె తల పట్టుకుని సిమెంట్ రాయికి వేసి కొట్టారు. నిందితుడు నాగూర్ వలీ మృతురాలిని పైకెత్తి హాల్లో పడేశాడు. ఎస్తేరు మృతి చెందిందని నిర్ధారించుకుని నిందితులిద్దరూ పరారయ్యారు. మంగళవారం సాయంత్రం చుట్టుపక్కల వారు వృద్ధురాలు హత్యకు గురైన విషయం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. 24 గంటల్లోనే కేసును ఛేదించారు. నిందితులైన బత్తుల జీవమణి, ఆమె ప్రియుడు షేక్ నాగూర్ వలీని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరపచ్చారు. కేసును ఛేదించడానికి కృషి చేసిన ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సీఐ జి.గురు ప్రకాష్, ఎస్సై యు.పాపారావును ఏడీసీపీ జి.రామకృష్ణ అభినందించారు. సమావేశంలో పశ్చిమ జోన్ ఏసీపీ ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు, ఎస్సై విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పిల్లలకు బరెల్లిమాంజా, పతంగిల పంపిణీ

**● షర్మిల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ● పిల్లలకు, పెద్దలకు అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన టి.కాలేషా, షర్మిల, ● పతంగిలో ప్రమాదకరమైన తంగూస్ ధారాలను వాడకండని సూచన**

**జవహర్ నగర్, జనవరి, 08(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోసుమారు 500 మంది పిల్లలకు బరెల్లి మాంజా, పతంగిలను టి.కాలేషా, షర్మిల దంపతులు ఉచితంగా పంపిణీ చేశారు. షర్మిల చారిటబుల్ ట్రస్ట్ కు సహాయకారి మరియు ట్రస్ట్ నిర్వాహకురాలైన షర్మిలకు అత్యంత ప్రియమైన స్నేహితురాలు నాగసూర్య కుమారి భర్త లక్ష్మీ నరసింహ ప్రసాద్ స్వర్గస్థులైయ్యారు. వారికి సంకీర్త్, లలితాధిత్య అనే ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వారి పేర్లమీద 2025, జనవరి–8, బుధవారం రోజున మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల బాలాజీనగర్ లోని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు షర్మిల నివాసంలో ఈపై కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా టి.కాలేషా, షర్మిల, పిల్లలకు, పెద్దలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల మానసిక ఎదుగులకు పతంగి(క్రైట్స్)లు ఎంతోగానో ఉపయోగ పడుతాయని అన్నారు. వారి ఆనందం పెద్దలకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని గుర్తుచేశారు. పిల్లలతోపాటు పెద్దలు కూడ కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగ సందర్భంగా సందడి చేస్తారని, పతంగిల ఆట లో మమతానురాగాలు వెల్లువిరుస్తాయని గుర్తుచేశారు. ఎన్నికోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలిగిన రాని మానసిక, శారీరక ధ్రుడత్వం ఈ పతంగిల ఆటలో ఉంటాయనే గ్రహించి, తన స్నేహితురాలి పిల్లలైన సంకీర్త్, లలితాధిత్య పేర్లమీద పిల్లలకు పతంగి, మాంజాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా, వయస్సుతో నిమిత్తం లేకుండా ఆహ్లాదకరమైన క్రీడ పతంగిల ఆట అని అన్నారు. మనిషిలో ఉన్న మానవత్వాన్ని, మంచిని మేల్కొలిపే స్నేహపూరితమైన పతంగిల ఆటంటే అందరు ఇష్టపడుతారని, కాని పతంగిల ఆటలో తంగూస్ అనే ధారాలను వాడకూడదని హెచ్చరించారు. ఇది చాల ప్రమాదకరమైనదని, ఇది మనుషులను గాయపర్చడమే గాక, ఒకోసారి ప్రాణాలు కూడా తీస్తాయని అన్నారు. మన సంతోషం కోరకు ఇతరుల సంతోషాన్ని, ఆనందాన్ని కొల్లగొట్టే తంగూస్ ను ఉపయోగించకండని విజ్ఞప్తి



చేశారు. అందరు బాగుండాలి, అందులో మనం ఉండాలని కోరుకోవడంలోనే నిజమైన దేశభక్తికి, సౌభ్రాతృత్వానికి, లౌకిక స్ఫూర్తికి, దేశ ఐక్యతకు దోహద పడుతాయని సూచించారు. తద్వారా పౌర, ప్రజాస్వామ్య విలువలతో మనిషిని మనిషిగా ప్రేమించే సమాజం పతంగిల ఆటలో ఉన్నదని స్పష్టం చేశారు. చివరలో పతంగిలు ఎగురవేస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు మధ్యం లాంటి మత్తు పదార్థాలు సేవించి, ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని టి.కాలేషా, షర్మిల సూచించారు.

# పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపు ముగ్గులు

**శేరిలింగంపల్లి,జనవరి 8 (వార్తాప్రభ):**మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు .సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం బీహెచ్ఈఎల్ టౌన్ షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ కళాశాల నందు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు మాట్లాడుతూ " పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి



చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి.ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు.ఈ పోటీలలో 30 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత,అధ్యాపకురాళ్ళు డాక్టర్ అనురాధ,ప్రజ్వల,జ్యోతిర్మయి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వరలక్ష్మి,అనూష తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖ జిల్లా అధికారి కీ వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు

**● జూలూరుపాడు లో గుట్టలను అక్రమంగా తవ్వకుంటున్న మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి**



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా జనవరి, 08:(వార్తా ప్రభ** జూలూరుపాడు, మండల కేంద్రంలో కళ్ల ముందే గుట్టలను తవ్వేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా మైనింగ్ శాఖ అధికారి పరశురాం కి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతు జూలూరుపాడు మండలకేంద్రంలో గత కొన్ని రోజులుగా గుట్టకు మట్టి కోరిలోంచి ట్రాక్టర్ లతో వందలాది ట్రిప్పులు మట్టి తొలకలు జోరుగా సాగిస్తున్నారు ఈ పరిస్థితిని గమనించి మండల అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి పర్మిషన్ లెటర్న్ చెక్ చేయాల్సిందిగా అధికారులు కోరారు. పర్మిషన్ లెటర్ ని చెక్ చేసి అదే ప్రాంతంలో పర్మిషన్ ఇచ్చార వేరే ప్రాంతంలో పర్మిషన్ ఇచ్చార ఇస్తే ఎన్ని ట్రిప్పులకు పర్మిషన్ ఇచ్చారు అనేది తెలుసుకోండి అని ఆయన అధికారులను కోరారు మండల పరిధిలో ఎక్కడ ఏమి జరిగినా, కోడై కూసే కాలంలో, ఎవరికీ తెలియకుండా అధికారుల కన్నులు కప్పి మట్టి రవాణా చేస్తున్నారు అంటే వారు ఎంత చాకచక్యంగా చేస్తున్నారో అర్థమవుతుంది ఏదిఏమైనా ఎంతటి పర్మిషన్ ఉన్నా అలా గుట్టలను కరిగించి మట్టి రవాణా చేయడం భవిష్యత్ తరాలకు పెద్ద ముప్పు ఉందని ఆయన అన్నారు, ప్రభుత్వ సంపదను దోచుకుంటున్న, అక్రమార్కులపై, వారికి సహకరిస్తున్న అధికారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అక్రమ మట్టి తొలకాల విషయమై మైనింగ్ అధికారి కి పిర్యాదు చేశామని తెలిపారు

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు.

**● అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,జనవరి 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాలనీ వాసులతో మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు.గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్,తిరుపతి, సీనియర్ నాయకులు,కిషన్ గౌలి, సుమన్,శ్రీకాంత్ రెడ్డి,బాబ్లీ సింగ్, రాజు,శ్రీను,వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించాలి

**వేములవాడ, జనవరి 08, (వార్తాప్రభ)** వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని మరొక చోటుకు తొలగించాలని వేములవాడ టౌన్ సెస్ ఏఈకి వినతి పత్రం ఇచ్చిన విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా చేస్తున్న గార్డెన్ మధ్యలో ప్రమాదకరమైన కరెంట్ స్తంభం ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన ఆ స్తంభాన్ని మరొక్క చోటుకు తొలగించి అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధికి సహకరించగలరని జేఏసీ సభ్యులు కోరుకున్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వర్క్ ఇన్స్పెక్టర్ లు



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి, 08:(వార్తా ప్రభ** కొత్తగూడెం ,కొత్తగూడెం యూనిట్ నీటిపారుదల ముఖ్య ఇంజనీరు శ్రీనివాస్ రెడ్డి ఉప ముఖ్య ఇంజనీర్ రవి కుమార్ ను ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ లు కొత్తగూడెం లో నీటి పారుదల శాఖ కార్యాలయము లో బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ఔట్సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్స్ ఉప అధ్యక్షులు రవి కిరణ్, జిల్లా కార్యదర్శి వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సురేష్, కృష్ణా, ఆర్గనైజేషన్ సెక్రెటరీ లు బాలరాజు, అజయ్ ఉన్నారు

# జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో మైనర్ బాలిక పట్ల అసభ్య ప్రవర్తన.



**జవహర్ నగర్, జనవరి ,07 :(వార్తా ప్రభ)**రాచకొండ కమిషనరేట్ పరిధి, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వికలాంగుల కాలనీ, బాలాజీ నగర్లో నివసించే షేక్ ఓమర్ (46 సంవత్సరాలు) అనే వ్యక్తి నిన్న సాయంత్రం తన ఇంట్లో ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీసులు వెంటనే స్పందించి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని బుధవారం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం రిమాండ్కు తరలించారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిఉంది..

# పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం. నాగభూషణం



**కుత్బుల్లాపూర్ జనవరి 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ కు చెందిన డా.పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా.పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రానిఅందజేశారు. ఈసందర్భంగాడా.పెండెం. నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు, సామల వెంకటేశం, ఒడిచేర్ల మారుతి, వల్లకాటి శ్రీను, విష్ణు, గోవర్ధన్, ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి...**

**రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు**

**కోరుట్ల జనవరి 08 (వార్తాప్రభ) ::**ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనిమెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి సూచించారు..జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని నంది చౌరస్తా నుండి కార్గిల్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు గౌతమ్ మోడల్ స్కూల్ విద్యర్థులచే రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగామెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.. రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలని మైనర్ లు వాహనాలు నడపకూడదన్నారు .జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీకాంత్, రామచంద్రన్ గౌడ్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, గౌతమ్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# ఎడిటోరియల్

## ఉక్కు లాంటి చాన్స్ వైసీపీ మిస్ ?

ఏపీలో నిన్నటిదాకా రాజ్యమేలిన పార్టీ వైసీపీ. ఆ పార్టీ అధికారంలో ఉండగానే విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయబోతున్నట్లుగా కేంద్రం సంకేతాలు ఇచ్చింది. ఆనాటి నుంచి విశాఖ ఉక్కుకు క్షీణ దశ తప్ప కొత్త కాంతులు అయితే లేవు. అధికారంలో ఉన్నపుడు వైసీపీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. అయితే అఖిలపక్షంతో కేంద్రాన్ని కలుద్దామని ఆనాడు విపక్షాలు చెప్పినా వైసీపీ పట్టించుకోలేదు. మొత్తానికి వైసీపీ హయాంలో విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం చేయబోమన్న ఒక్క మాటను కేంద్రం చేత చెప్పించ లేకపోయింది. విశాఖతో పాటు ఉత్తరాంధ్రాలో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే రావడం వెనక ఉక్కు కార్మికుల ఆగ్రహం కూడా ఉందని విశ్లేషణలు ఉన్నాయి. గతంలో ఓటమికి గల కారణాలను పరిశీలించుకుని గట్టిగా నిలబడేందుకు పోరాడాల్సిన అవసరం అయితే ఏ పార్టీకి అయినా ఉంటుంది. వైసీపీ ఇపుడు ప్రతిపక్షంలో ఉంది. ఎలాంటి శషబిషలకూ తావు లేకుండా ప్రజా సమస్యల మీద గొంతెత్తి పోరాడవచ్చు. ఆనాడు టీడీపీ జనసేన ఇదే చేశాయి. మరి వైసీపీ అయితే విశాఖ ఉక్కు మీద గట్టిగా ఎందుకు మాట్లాడటం లేదూ అన్న చర్చ సాగుతోంది. బలం తక్కువగా ఉన్నా కాంగ్రెస్ తన గొంతు వినిపిస్తోంది. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు మీద కీలక ప్రకటన చేయాల్సిందే అని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటంలో మొదటి నుంచి చురుకుగా పాల్గొంటున్న వామ పక్షాలు అయితే మోడీ విశాఖ వస్తున్న వేళ తమ గొంతుని మరింతగా పెంచాయి. మోడీ స్టీల్ ప్లాంట్ మీద స్పష్టమైన ప్రకటన చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తున్నాయి. విశాఖలో వామపక్షాలు నిరసనలు నిరవధిక దీక్షలు ఆందోళనలూ చేపడుతున్నాయి. మరి వైసీపీ నుంచి ఎందుకు ఈ తరహా ఆందోళనలు కనిపించడం లేదు అన్న చర్చ సాగుతోంది. వైసీపీ కూడా విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం చేయవద్దు అని కోరుతోంది. మరి నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ వస్తున్న వేళ వైసీపీ తన డిమాండ్ ని ఆయన ముందు పెట్టాలి కదా అని అంటున్నారు. ఉక్కు లాంటి ఈ సమస్యను కీలక పార్టీ అయిన వైసీపీ టేకప్ చేసి ఉంటే పొలిటికల్ గా కూడా మైలేజ్ వేరే లెవెల్ లో వస్తుంది కదా అని అంటున్నారు. తెలుగుదేశం జనసేన బీజేపీలు కూటమి కట్టాయి. మూడు పార్టీలూ అధికారంలో ఉన్నాయి. వారికి వ్యతిరేకంగా ఒక విపక్షంగా గళం విప్పితే జనాలకు కూడా ఎవరేమిటి అన్నది అర్థం అవుతుంది కదా అని అంటున్నారు. వామపక్షాలు కాంగ్రెస్ తో పాటు వైసీపీ కూడా గొంతు కలిపి మోడీని డిమాండ్ చేసినట్లు అయితే ఉక్కు ఉద్యమానికి మరింతగా రాజకీయ బలం వచ్చేదని అంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం వీధుల్లోకి వచ్చి ప్రత్యక్ష పోరాటానికి ఎందుకో ఆసక్తిని చూపించడం లేదని అంటున్నారు అక్కడ ఉన్నది నరేంద్ర మోడీ అని ఆయనకు ఎదురు నిలిచి పోరాడడం ఎందుకు అని ఆగుతున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజల డిమాండ్ ని ప్రజల మనసెరిగి సరైన సమయంలో అంది పుచ్చుకుని చేసే కార్యక్రమాలతోనే ప్రతిపక్షాలకు పేరు వస్తుంది. ఆ విధంగా చూస్తే ఉక్కు లాంటి చాన్స్ వైసీపీకి వచ్చిందని అంటున్నారు. దానికి ఆ పార్టీ సద్వినియోగం చేసుకోవాల్సింది అని అంటున్నారు. కేవలం మీడియా ముఖంగా స్టేట్మెంట్స్ ఇచ్చేకంటే ప్లే కార్డులతో మోడీ రోడ్ షో ఎదురుగా లేక ఆయన సభా ప్రాంగణం వద్ద వైసీపీ తన ఆందోళన తెలియచేస్తే విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించి న్యాయం జరుగుతుంది. కానీ వైసీపీ అయితే ఎందుకో ఈ నిరసన విషయంలో సైలెంట్ అయింది అని అంటున్నారు.

## అలయన్స్106 జిల్లా గవర్నర్ అధికార పర్యటన

### పలు సేవా కార్యక్రమాలు ప్రారంభం



రాజమహేంద్రవరం జనవరి, 08:(వార్తా ప్రభ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 లోని రాజమండ్రి అలయన్స్ సాధన క్లబ్ జిల్లా గవర్నర్ అలై వనం శ్రీనివాస రావు అధికార పర్యటన కార్యక్రమం క్లబ్ ప్రెసిడెంట్ అలై ముదునూరు వాణిశ్రీ ఆధ్వర్యంలో జరిగినది. కార్యక్రమంలో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా బొమ్మూరు రాఘవేంద్ర నగర( హైవే) మీద ఉన్న దుర్గమ్మ దేవాలయంలో సిమెంట్ బెంచీలు ప్రారంభోత్సవం, కస్తూరిబా ఓల్డ్ ఏజ్ హొమ్ లో మహిళలకు చీరల పంపిణీ, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, రస్కులు, ఒక వారానికి సరిపడా కూరగాయలు అందజేసినారు. బొమ్మూరు బాలాజీ నగర్ లో క్లబ్ తరఫున నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేసినారు. తరువాత ఫీడ్ ది హంగార్ లో భాగంగా ప్రతి బుధవారం గోదావరి నది ఒడ్డున నిరాశ్రయులైన వారికి అన్నదాన కార్యక్రమం చేయుట ప్రారంభించినారు. తరువాత గవర్నర్ దంపతులను క్లబ్ సభ్యులు సన్మానించారు.గవర్నర్ మాట్లాడుతూ రాజమండ్రి సాధనా క్లబ్ మంచి సేవా కార్యక్రమాలు ఈ సంవత్సరం చాలా బాగా చేసారని అభినందించారు. అధికార పర్యటనలో భాగంగా చాలా పర్మినెంట్ ప్రాజెక్టు కార్యక్రమాలు చేసారు.క్లబ్ ప్రెసిడెంట్ అలై ముదునూరు వాణిశ్రీ మాట్లాడుతూ గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా ఈ సేవా కార్యక్రమాలను చేయడం చాలా సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్పర్సన్ అలై కొయ్యాన కుమారి,రీజనల్ చైర్ పర్సన్ అలై గొందేసి మాధవి లత, జోన్ చైర్ పర్సన్ అలై ప్రసన్నలక్ష్మి , క్లబ్ సెక్రటరీ అలై రాజశ్రీ, క్లబ్ ట్రెజరర్ అలై శారద, క్లబ్ సభ్యులు అలై అల్లాడ కవిత పాల్గొన్నారు.

## అమూల్యమైన అమ్మ

అమ్మ మాట వెన్న ముద్ద
పెట్టమోయి! అందు శ్రద్ధ
ఆమె పాడు జోలపాట
జాలువారు తీపి ఊట
తల్లి మనసు పూలతోట
అలరించే వెలుగు కోట
శుభములొలుకు ఆమె నోట
సదనానికి పసిడి మూట
అమ్మ లేక జగతి లేదు
ఇంటిలోన వెలుగు రాదు
అభివృద్ధికి వెన్నెముక
గుండెల్లో నిలుపు గనుక
మాత ఇంట స్వర్గ సీమ
అసమానము ఆమె ప్రేమ



ఈ సత్యము మరువరాదు
నిర్లక్ష్యం చేయరాదు

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

## రీ సర్వే పేరుతో భూముల హద్దులను నాశనం చేశారు

● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




**పొదలకూరు జనవరి 08 (వార్తాప్రభ)** రీ సర్వే పేరుతో తాత ముత్తాతల కాలం నాటి అన్నదాతల భూముల హద్దులను ఇష్టానుసారం మార్చేశారని ఇప్పటివరకు 40 రెవెన్యూ సదస్సులు పెట్టిన ఇంకా సమస్యలు వస్తూనే ఉన్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.బుధవారం పొదలకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో "ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక" స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయన నెల్లూరు ఆర్డీఓ నాగ అనూషతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తాము అన్నదాతల కోసం వారి భాగస్వామ్యంతో 130 పనులకు గాను 10.75 కోట్లు ఖర్చు చేస్తే కాకాణి కేవలం ఐదు పనులకు 30 కోట్లు ఖర్చుచేసినట్లు దోచుకున్నార న్నారు.మండలంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన తహసీల్దార్లుఅనేక భూ అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వారు చేసిన భూ కుంభకోణాల వల్ల మండలంలోని అనేక మంది రైతులు బలయ్యారని నిబంధనలకు విరుద్ధంగా మరుపూరులో ట్యాక్స్ కట్టే ధనవంతులకు భూపట్టాలు సూరాయపాలెం వైసీపీ నేతలు 36 ఎకరాల భూమి ఆక్రమణలు చేశారన్నారు.భూ అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయిన తహశీల్దారు ఇద్దరికీ కాకాణి అండదండలు ఉండడంతోనే వారు అక్రమాలు చేశారన్నారు.తాను ముత్తుకూరు మండలం పైనాపురం గ్రామాన్ని దత్తత తీసుకొన్నట్లు తెలిపారు.అక్కడ గిరిజన బిడ్డలు కనీసం ఆధార్ కార్డులకు కూడా నోచుకోకపోవ డం బాధాకరమన్నారు.టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక నేను గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ఒక్క పైనాపురం పంచాయతీ లో 70 మందికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించడంతో పాటు 80 మందికి ఆధార్ కార్డులు నమోదు చేయించాం 17 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.35 మందికి రేషన్ కార్డులు లేవని18 మంది పింఛన్ పొందలేకపోతున్నా రన్నారు.2 మంది ఉద్యోగులతో గ్రామంలోనే సచివాలయం ఉండటంతో పాటు మండల స్థాయిలో అధికారులు ఉన్నా పేదల కనీస అవసరాలు తీర్చలేకపోడం సరికాదన్నారు. జిల్లా స్థాయిలో గిరిజనులకు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు చేయడం పై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.తాను ఇటీవలే సర్వేపల్లి నియోజక వర్గ స్థాయిలో గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి చాలా సమస్యలు పరిష్కరించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు శివబాల కృష్ణయ్య ఎంపీడీవో నరసింహారావు టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు బొద్దులూరు మల్లి ఖార్జున్ నాయుడు రైతు సంఘం నాయకులు కోదూరు పెంచల భాస్కర్ రెడ్డి పులిపాటి వెంకటరత్నం నాయుడు అనీల్ కుమార్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆదాల సుగుణమ్మ పాల్గొన్నారు.

## సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజనా ఫౌండేషన్, మరియు సీడ్స్ ఇంపాక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రామరాజ్య నగర్ లోని గొల్లపల్లి నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. రెండు రోజులు పాటు నిర్వహించనున్న ఈ నేత్ర వైద్య పరీక్షల శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వి రవికుమార్ ప్రారంభించారు. కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో పిల్లలు అత్యధికంగా టీవీ, సెల్ ఫోన్లను వీక్షించడం ద్వారా కంటి సమస్యలు తద్వారా చిన్నవయసులో కళ్ళజోళ్ళు వాడే పరిస్థితి నెలకొందని వాటిని అధిగమించే విధంగా సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ నేతృత్వంలో ఈ కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు వి వి రవికుమార్ మాట్లాడుతూ 371 మంది విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సుజనా ఫౌండేషన్ , సీడ్స్ ఇంపాక్ట్ అలాగే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 150 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 96 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. వీరందరికీ సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్లను



అందించనున్నారు.ఈ వైద్య శిబిరంలో సుజనా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ ఎల్.వి.ప్రసాద్ విజన్ టెక్నీషియన్స్ ఎస్ భార్గవి, ఇ కమల, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ పి జ్యోతి తల్లి,సీడ్స్ ఇంపాక్ట్ ఐటి ల్యాబ్ ట్రైనర్ చరణ్, కూటమి నేతలు 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు మైలవరపు దుర్గారావు, పైలా సురేష్ , రౌతు రమ్య ప్రియ,రెడ్డిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పని చేసే చోట లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తప్పవు



**విజయవాడ పశ్చిమ:జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పని ప్రదేశాల్లో మహిళల్ని లైంగిక వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, లైంగిక హింసను తీవ్రమైన నేరంగా చట్టాలు పరిగణిస్తాయని ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ ఎం.యోగిత అన్నారు. యుజిసి మహిళా అధ్యయన కేంద్రం, కాన్సెప్ట్ ఆఫ్ లివింగ్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కె.బి.ఎన్. కళాశాలలో లైంగిక వేధింపుల నివారణ (పోష్) చట్టం-2013 పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యోగిత మాట్లాడుతూ కళాశాల దశలో విద్యార్థినులు ఎక్కువగా లైంగిక హింసకు గురవుతున్నారని, వీటి నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థినులు కూడా చట్టాల పట్ల అవగాహన కలిగిఉండాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు పరస్పరం గౌరవ మర్యాదలతో ప్రవర్తించాలన్నారు. తమతో అసభ్యంగా ప్రవర్తించే వారి



గురించి కాలేజీలో అధికారులకు, ఇంట్లో తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఎటువంటి అభద్రతకు విద్యార్థినులు గురికావద్దని, అనవసర భయాందోళనల వల్ల డిప్రెషన్ వంటి మానసిక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. చట్టాలు, న్యాయస్థానాలన్నీ మహిళలకు అండగా నిలుస్తాయన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను గమనిస్తూ, ప్రమాదం జరిగే అవకాశాన్ని పసిగట్టే నైపుణ్యాలు విద్యార్థినులు పెంచుకోవాలన్నారు. పోష్ చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థినుల భద్రత కోసం తమ కళాశాలలో సిసి కెమేరాల ద్వారా నిరంతర నిఘా వ్యవస్థ పనిచేస్తుందన్నారు. విద్యార్థినులు తమకు ఎటువంటి అభద్రత, అసౌకర్యం కలిగినా వెంటనే అధ్యాపకులు, ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురావాలన్నారు. హిందూ హై స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, మహిళా అధ్యయన కేంద్ర బాధ్యులు కె.స్వాతి, కె.వనమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి.

● ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు.
● ఘనంగా 'వీర్నాల' విద్యార్థుల పోటీలు ప్రారంభం.



**మచిలీపట్నం జనవరి, 08:(వార్తా ప్రభ** విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహ్లాద భరితమైన పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎంపీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వీర్నాల1 ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కళాశాలలో బుధవారం నుండి ప్రారంభమైన పోటీలను కొనకళ్ళ నారాయణరావు ప్రారంభించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహద పడతాయన్నారు. వీర్నాల ఫౌండేషన్ ప్రతి ఏటా బాలోత్సవం నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ



ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులలో శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడా పోటీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు.వీర్నాల ఫౌండేషన్ చైర్మన్ వీర్నాల బాలాజీ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో 5500 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. వివిధ పోటీల్లో బుధవారం 2600 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 6 నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు నాలుగు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఒలంపియాడ్, వ్యాసరచన,మ్యాథ్స్,క్విజ్, పోటీలతో బాటు కబాడీ పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. గురువారం నాడు చదరంగం,డిబేట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 8,9,10 తేదీల్లో జూనియర్స్ కు సీనియర్స్ కు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించడమే కాక బాలురకు బాలికలకు విడిగా కబాడీ పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు 10వ తేదీ సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో డివై ఈవో శేఖర్ సింగ్, హిందుకళా శాలాల అనుబంధ సంస్థల కార్యదర్శి డి జి శాస్త్రి, వీర్నాల నాంచారయ్య, మానస, పోతరాజు, శేఖర్,ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు..

## సిద్ధమవుతున్న బరులు

● అనుమతి లేదంటున్న అధికారులు
● అంతా మామూలే అంటున్న నిర్వాహకులు



**జగ్గయ్యపేట జనవరి 8 (వార్తా ప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గంలో కోడిపందాలకు అనుమతి లేదంటున్న అధికారులు. అధికారుల ఆదేశాలను భేకాతర్ చేస్తూ నేలను చదును చేసి బరులు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు. అధికారులు ఎన్ని ప్రకటనలు చేసి ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వాలు ఎన్ని మారినా, సంక్రాంతి పండగ అంటే కత్తులు కట్టి కోడి పందాలు నిర్వహిస్తాం, గుండాట, పేకాట, లోపల బయట, వంటి జూద క్రీడలు నిర్వహించి ప్రజల డబ్బును దోచేస్తాం. నోరులేని కోళ్ల కు కత్తులు కట్టి అవి పొడుచుకొని చచ్చిపోతుంటే వికృత క్రీడను నిర్వహించి డబ్బు సంపాదిస్తాం అనే ధోరణిలో కొంతమంది సాగుతున్నారు. పండగ మూడు రోజులు ఏ అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండరని . అంతా ఒక పద్ధతి ప్రకారం జరిగిపోతుందని. అంతా మామూలేనని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి నియోజకవర్గంలో జుద క్రీడలు నిర్వహిస్తే. ఫోటోలు, వీడియోలు ఆధారాలతో సహా కోర్టులో కేసులు వేస్తామని సామాజిక కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

## విశ్వం పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కలువాయి జనవరి 8 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయిలోని విశ్వం హైస్కూల్ నందు కరస్పాండెంట్ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు తమ చిట్టి చిట్టి చేతులతో అందంగా ముగ్గులు వేశారు.పల్లెటూళ్ళ నందు రైతులు పంటలు చేతికి వచ్చిన తరువాత సంక్రాంతి పండుగను ఏ విధంగా జరుపుకుంటారో గుడిసెలు వేసి హరిదాసు బొమ్మలకొలువు గొబ్బెమ్మలు భోగిపళ్ల తదితర వాటితో ఈ సంబరాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించారు.అలాగే విద్యార్థులు వేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల శ్రమ దోపిడీ సరైనది కాదు- బుద్దె రాజా



**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సూర్యుడు ఉదయించక ముందే పారిశుద్ధ్య పనులు చేపడుతున్న మున్సిపల్ కార్మికుల శ్రమ దోపిడీ ప్రభుత్వాలకు సరైనది కాదని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా అన్నారు. బుధవారం తెల్లవారుజామున 36 వ డివిజన్ శానిటరీ కార్యాలయం, 6వ మలేరియా కార్యాలయం హనుమాన్ పేట వద్ద మున్సిపల్ కార్మికుల కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలకు తక్కువగా ఉండకూడదని పేర్కొన్నదని అన్నారు. కానీ ప్రభుత్వాలు తమ వద్ద నిధులు లేవనే సాకుతో పారిశుద్ధ్య కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు, కరెంటు బిల్లులు, ఇతర చార్జీలతో సామాన్యులు బతకటం కష్టతరంగా మారిందని, ప్రభుత్వాలు భారాలు మోపెందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నాయి గాని జీతాలు పెంచేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పారిశుద్ధ్య కార్మికుల జీతం 26 వేలకు పెంచి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ వి ఎస్ చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పంచెకట్టు కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కుల విజయ్.



**కలిదిండి జనవరి 8 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం,పడమటి పాలెం గ్రామానికి చెందిన కేపిఎస్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు (రాము) మరియు గ్రామ సర్పంచ్ సానా మీనా సరస్వతి దంపతుల కుమారుడు చైతన్యకు పంచెకట్టు కార్యక్రమం,గుడివాడలో జివిఆర్ కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్, తెలుగు నవ గర్జన పార్టీ కైకలూరు నియోజకవర్గ ఇంఛార్జి జి ఈశ్వర్,అందుగల మధుబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నాం

- ప్రజల భూ హక్కుకు భరోసా కల్పించేలా సమస్యలకు శాశ్వత పరిష్కారం
- 33 రోజుల పాటు జరిగిన రెవెన్యూ సదస్సుల ద్వారా 4,813 పిటిషన్లు వచ్చాయి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**ఇబ్రహీంపట్నం జనవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):-** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరిగాయని.. జిల్లాలో జరిగిన సదస్సుల్లో మొత్తం దాదాపు 4,813 పిటిషన్లు వచ్చాయని, ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి ఇప్పటికే 1,819 అర్జీలను పరిష్కరించడం జరిగిందని.. గడువులోగా మిగిలిన వాటి పరిష్కారానికీ కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చివరి రోజు జరిగిన గూడూరుపాడు రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) స్టాల్ కార్యకలాపాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల రిజిస్టర్, రెవెన్యూ సదస్సుల మినిట్స్ రిజిస్టర్, ఎండోమెంట్ భూములు, అసైన్‌మెంట్ భూములు తదితర వివరాలను పరిశీలించారు. గ్రామస్తులు అందించిన పిటిషన్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. సదస్సుకు హాజరైన ప్రతిఒక్కరినీ పలకరించి సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత డిసెంబర్ 6న రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని.. బుధవారం వరకు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సమాచారమిస్తూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. వీటిలో ఎఫ్ లైన్ (బౌండరీ డీమార్కేషన్), ఇనామ్స్, అసైన్‌మెంట్ ల్యాండ్స్, భూ సేకరణ, రీసర్వే, ఆక్రమణలు, 22ఏ తదితరాలకు సంబంధించిన పిటిషన్లు వచ్చాయన్నారు. భూ హక్కుకు భరోసా కల్పిస్తూ భూ సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు.. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనే ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సదస్సులను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లి సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎస్ఎల్ఏలోగా సమస్యలను పరిష్కరిస్తున్నామని, అదేవిధంగా కుటుంబ తగాదాలతో కొన్ని, మరికొన్ని కోర్టుల పరిధిలో ఉన్నాయని వివరించారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం కాకపోయినా ప్రత్యేక ప్రణాళికతో వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి:** భూ వివాదాలు లేని గ్రామాలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సదస్సులు నిర్వహించిందని.. వీఆర్వో, తహసీల్దార్, సర్వేయర్ తదితర క్షేత్రస్థాయి అధికారులు అర్జీల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. సదస్సులో భాగంగా గ్రామస్థులు కోరిన భూ రికార్డుల వివరాల పత్రాలను కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, గుంటుపల్లి సర్పంచ్ బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కలువాయి జనవరి 08 (వార్తాప్రభ)** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి వేడుకలను కలువాయి మండలం కుల్లూరు పంచాయతీలోని వెంకటరెడ్డి పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం సాయంత్రం పలువురు మహిళలు బాలికలు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా ముగ్గులను వేసి అలరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం సతీమణి నలినమ్మ మాట్లాడుతూ పల్లెల్లో ముందుగానే సంక్రాంతి శోభ వచ్చిందన్నారు.ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగను గ్రామీణ వాతావరణంలో జరుపుకోవాల ని పిలుపునిచ్చారు.అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ గా..... చింతాడ ఫాల్గుణ కుమార్ బాధ్యతలు.



**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చిట్టినగర్ సెంటర్ ప్రాంతంకు చెందిన ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ గా చింతాడ ఫాల్గుణ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ బెల్లం ప్రభాకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు మరియు సిటీ సభ్యులు హ్యూమన్ రైట్ మిషన్ అన్ని విభాగాల సభ్యులు పాల్గొని చింతాడ పాల్గుణ కుమార్ కి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన .చింతాడ ఫాల్గుణ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం ప్రభాకర్ సూచన మేరకు ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ కమిటీ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా అలాగే సమాజ సేవకు సేవలందించే విధంగా కార్యక్రమాలు చేయబడతానన్నారు. అలాగే హ్యూమన్ రైట్స్ ద్వారా ప్రజలకు మంచి చేసేందుకు కృషి చేస్తానని పాల్గుణ కుమార్ అన్నారు. బుధవారం ఇక్కడికి విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ మిషన్ రాష్ట్ర, జిల్లా నగర కమిటీ సభ్యులందరికీ నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ సేన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ గా కరిసే మధు నియామకం.



**జగ్గయ్యపేట జనవరి 8 (వార్తప్రభ)**జగ్గయ్యపేటలో డాక్టర్ బి.ఆర్ సాహెబ్ అంబేద్కర్ వారసు లు మరియు జాతీయ అధ్యక్షులు అయిన డాక్టర్ రాజీవ్ మీనన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్ ఆర్గనైజేషన్ లో అంబేద్కర్ సేన జాతీయస్థాయిలో కీర్తి గరించింది. వారు కరిసే మధు ను ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులను అందజేసారు. అంబేద్కర్ ఆశయాల కోసం అంబేద్కర్ సేన జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో ముందు పేటనా నిలబడుతుందని,ఈ సేన కులమతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ సాధనను ముందుకు తీసుకుపోవడా నికి ఉందని ఈ సంఘంలో అంబేద్కర్ ఆశయాలు ఉన్న ప్రతి ఒక్కరు చేరి ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కరిసే మధు తెలియజేశారు.

## పెనుకొండలో ఉచిత మెడికల్ క్యాంప్

**పెనుకొండ జనవరి, 08:(వార్తా ప్రభ** పెనుకొండ పట్టణంలో ఈ నెల 15న మంత్రి సవితమ్మ జన్మదినం సందర్భంగా శ్రీ వాసవి ధర్మశాలలో కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎన్డీఏ కూటమి నాయకులు పత్రికా సమావేశంలో బుధవారం తెలిపారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్యాంప్ పోస్టర్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని అలా మార్చేసి..ఆయన ఆలోచన అదుర్స్



**పెనమలూరు వార్త ప్రభ (ప్రతినిధి )**మానవజాతి చరిత్రలో ఎప్పటి వరకు చేసిన అత్యంత ముఖ్యమైన పారిశ్రామిక ఆవిష్కరణలో కుట్టుమిషన్లు ఒకటి. మనుషుల ఆత్మాభిమానాన్ని, శరీరంలో ఉన్న గోప్యత అవయవాలను దాచేవి దుస్తులు. అటువంటి దుస్తులను కుట్టేవి మిషన్లు. అందుకే అలా వర్ణించాల్సి వచ్చింది. మనదేశంలో టైలర్ వృత్తిపై ఆధారపడి జీవించే వారు చాలామంది ఉన్నారు. కానీ రెడీమేడ్ బట్టల పుణ్యమా అని టైలర్లకు చేతినిండా పని లేకుండా పోతోంది. ఉపాధి గగనం అవుతోంది. పూట గడవని స్థితిలో కొంతమంది టైలర్లు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి తరుణంలో వినూత్న ఆలోచన చేశాడు ఓ టైలర్. ఏకంగా మొబైల్ టైలరింగ్ షాప్ ను ప్రారంభించాడు. ప్రజల ఇంటి వద్దకే వెళ్లి బట్టలు కుట్టడం ప్రారంభించాడు.కృష్ణాజిల్లా పెనమలూరు మండలం వణుకూరు కు చెందిన షేక్ అలీషా టైలర్ వృత్తితో గడుపుతున్నాడు. చాలా ఏళ్లు కిందట టైలరింగ్ షాప్ పెట్టి జీవనం సాగిస్తున్నాడు. అయితే క్రమేపి టైలరింగ్ కు ఆదరణ తగ్గుతోంది. దీంతో వృత్తి గిట్టుబాటు కావడం లేదు. కుటుంబ జీవనం కూడా కష్టంగా మారింది. షాపు ఎత్తివేసి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల వైపు వెళ్లిపోవాలని భావించాడు. అయితే తెలిసిన వృత్తి టైలర్ కావడంతో.. మరో పని లేక అదే వృత్తిలో కొనసాగాలని భావించాడు. అందుకోసం వినూత్న ఆలోచన చేశాడు.మొబైల్ కుట్టు మిషన్‌షేక్ అలీషా వద్ద టీవీఎస్ ద్విచక్ర వాహనం ఉంది. దానినే మొబైల్ షాప్ గా మార్చేశాడు. ద్విచక్ర వాహనాన్ని ముందు పెట్టి.. వెనుక చక్రాలతో ఒక ప్లాట్ఫారం తయారు చేశాడు. దానిపై కుట్టు మిషన్ ఏర్పాటు చేసి.. రోజుకో గ్రామం వెళ్తూ బట్టలు అక్కడికక్కడే కుట్టి అందిస్తున్నాడు. అలా ఉపాధి పొందుతున్నాడు. చినిగిపోయిన బట్టలతోపాటు కొత్త దుస్తులు కుట్టించాలనుకున్నవారు నేరుగా అలీషా కు ఫోన్ చేస్తున్నారు. ఆయన అక్కడకు వెళ్లి దుస్తులు కుడుతున్నాడు. ఈ మొబైల్ కుట్టు మిషన్ ఏర్పాటుతో కొంత గిట్టుబాటు అవుతోందని చెబుతున్నాడు.

## సమస్యలు లేని అంగన్వాడీ సెంటర్లుగా తీర్చిదిద్దుతా

-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జనవరి 8 (వార్తప్రభ)**మండలం చిల్లకల్లు గ్రామంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ నందు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో బుధవారం ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ .అంగన్వాడీ కార్యకర్తలకు, మరియు అంగన్వాడి ఆయాలకు సంక్షేమ పథకాలన్నీ వర్తించేటట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పినా రు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో తాగునీటి వసతి ,కాంపౌండ్ వాల్స్ మరియు మౌలిక సౌకర్యాలు అందరికీ వర్తించేటట్లు , స్థలాలు లేని అంగన్వాడి సెంటర్ లుగా చూస్తానని చెప్పడం జరిగింది. స్థలాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు స్థలాలు ఇప్పించుటకు మరియు కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి కృషి చేస్తానని ఇవన్నీ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ తరఫున సరఫరా చేసిన ఫస్ట్ ఎయిడ్ కిట్ అలానే పిపి1,పిపి 2 పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడీ కార్యకర్తల కు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఆచంట సునీత హాజరై అంగన్వాడీలకు అందవలసిన సంక్షేమ పథకాలు గురించి ఇంకా ఇతర సౌకర్యాలు గురించి 17వ తారీకు జరిగే క్యాబినెట్లో చర్చించి అన్ని ఆమోదం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం జగ్గయ్యపేట మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మరియు నాగమణి, సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## కూటమి పాలనలో రహదారులకు నూతన శోభ

- మూలపాడు అభివృద్ధికి మరో రూ.1.5 కోట్లు కేటాయింపు
- పల్లెపండుగ లో నిర్మించిన రహదారులను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్





**ఇబ్రహీంపట్నం జనవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలనలో రహదారులు నూతన శోభను సంతరించుకుంటున్నాయని తెలిపారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. మైలవరం నియోజకవర్గంలో పల్లెపండుగ లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో విస్తృతంగా రహదారుల నిర్మాణం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా తొలివిడత రూ. 22.5 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో రూ. 75 లక్షల నిధులతో నిర్మించిన రహదారులను శాసనసభ్యులు కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మూలపాడు గ్రామ అభివృద్ధికి మరో రూ. 1.5 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో బీసీ ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25లక్షల నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తోందన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన సిమెంట్ రహదారులపై వేసిన రంగవల్లికలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డూ డూ బసవన్నలతో గ్రామస్తులు సందడి చేశారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గోతం వెంకట సుబ్బయ్య

**చేజర్ల జనవరి 08 (వార్తాప్రభ)** సబ్ ఇన్స్పెక్టర్ జె. తిరుమల రావుకు ఆత్మకూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోతం వెంకటసుబ్బయ్య యాదవ్ బుధవారం సాయంత్రం శు భాకాంక్షలు తెలియజేశారు.పోలీస్ స్టేషన్లో ఎస్సైని కలిసి నూతన సంవత్సరం తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన కంపెనీ పరివర్ష ఇంజనీర్స్ డైరీ స్వీట్లను ఎస్సై కి అందజేశారు.

## ఆప్కో చేనేత వస్త్రాలపై 30% శాతం ప్రత్యేక తగ్గింపు



**పెనమలూరు జనవరి, 08:(వార్తా ప్రభ** అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30% శాతం ప్రత్యేక తగ్గింపు ఇవ్వడం జరుగుతుందని ఆప్కో మండల వాణిజ్యాధికారి డి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ఆప్కో విక్రయశాలలతో పాటు ఆప్కో హ్యాండ్లూమ్స్.కామ్ అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఆన్లైన్ సంస్థలలోను 30 శాతం ప్రత్యేక రాయితీ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.చేనేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించడంతోపాటు, ఆప్కో వస్త్రాలను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా తగ్గింపు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఆప్కో షోరూమ్ లతోపాటు ఆన్లైన్లోనూ మాధవరం, వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి, మంగళగిరి చేనేత చీరలు, బెడ్ షీట్స్, లుంగిస్, టవల్స్ రెడీమేడ్ వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమకు చేయూత నందించాలని ఆప్కో మండల వాణిజ్యాధికారి డి. వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో కోరారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ పరంగా కేటాయించేందుకు కృషి చేస్తాం

-నెట్టెం శ్రీ రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జనవరి 8 (వార్తప్రభ)** పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు టీఎన్ఎల్ ఆచార్యులు, కాకరపర్తి రమేష్, సీనియర్ జర్నలిస్టు వార్త శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. ఇతర సమస్యలను తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాల్గొవ స్థంభంగా పిలువబడే పాత్రికేయ రంగం ఎంతో విలువలతో కూడిన మరియు కత్తి మీద సాము వంటిదని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే ఏకైక వ్యవస్థ పాత్రికేయరంగమని అన్నారు.ప్రభుత్వాలు చేసే ప్రజోపయోగకర విధానాలను ప్రశంసిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ధైర్యమున్న రంగమని అన్నారు.అటువంటి రంగాన్ని ఎంచుకున్న మీరు జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి మాతో పాటు మీరు కూడా తోడ్పాటునందించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ పరంగా కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ ని కలిసిన చేజర్ల ఎంపీపీ తూమాటి



**చేజర్ల జనవరి 08 (వార్తాప్రభ)** వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు మరియు మండల వైసీపీ కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ బి.నాగేంద్ర రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ ప్రజల కోసమే ఆరాటపడుతుంటాడని పేర్కొన్నారు.రాబోయే 2029 లో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని నాయకులకు దిశా నిర్ధేశం చేశారని తెలిపారు.

## మనంతోజు క్రాంతి కుమార్ కు డాక్టరేట్



**కొడకండ్ల జనవరి 8 (వార్తాప్రభ) :** కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన అనంతోజు క్రాంతికుమార్ కాకతీయ యూనివర్సిటీ నుంచి వనిజం వ్యాపార నిర్వ హణ విభాగంలో డాక్టరేట్ పొందారు మనంతోజు సోమయాచారి గోవిందమ్మ దంపతుల కుమా రుడు క్రాంతి కుమార్ ప్రాథమిక విద్యను కొడకండ్ల ప్రభుత్వ పాఠశాలలో బీకాం ఎం కామ్ ఎంబీఏ ఉస్మానియా యూనివర్సిటీలో బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు, ప్రొఫెసర్ కట్ల రాజేందర్ పర్యవేక్షణలో భారత దేశంలో ఆర్థిక అక్షరాస్యత డివిజన్ ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై తెలంగాణలో ఎంపిక చేసిన నగరాలపై పరిశోధన పూర్తి చేసి అరుదైన డాక్ట రేట్ పొందారు.

# మ్యాన్ హోల్ మూతల్ని అన్నిటినీ రోడ్ లెవెల్ లో ఉంచండి

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోడ్డుపై ఉన్న మానవుల మూతలను రోడ్డు లెవెల్ లోకి సరిచేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం నాడు తన పర్యటనలో భాగంగా 23వ డివిజన్ కార్పొరేటర్ మరియు టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి తో కలిసి ఆ డివిజన్లోని ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా బిసెంట్ మహంతి మార్కెట్, కర్నాటి రామ్మోహన్ రావు స్కూల్, చలసాని వెంకటరత్నం వీధి, ప్రకాశం రోడ్డు, పొగాకు బారెల్ రోడ్డు, కాళేశ్వరం రోడ్డు, ఐవీ ప్యాలెస్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 23వ డివిజన్ లో డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, కమిషనర్ తో కలిసి 23వ డివిజన్ లో సచివాలయం 93 మరియు,97,98 ఏరియాలలో సమస్యలను కమిషనర్ కి తెలియజేశారు. కర్నాటి రామ్మోహన్ రావు స్కూల్లో స్కూల్ ప్రహరీ గోడ పడిపోవటం వలన చాలా ఇబ్బందిగా ఉందని వెంటనే ఆ గోడను నిర్మాణం చేయవలసిందిగా కమిషనర్ ని కోరగా



వెంటనే సిఇ ని ఎస్సీ ని పిలిచి ఆ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. మరియు డివిజన్ నందు ముఖ్యమైన సమస్యలను తెలియజేయుచు కమిషనర్ కి వివరిస్తూ మొట్టమొదటిగా చలసాని వెంకటరత్నం వీధి, ప్రకాశం రోడ్డు, పొగాకు బారెల్ రోడ్డు, కాళేశ్వరం రోడ్డు, మరియు ఐవీ ప్యాలెస్ లో సెల్లార్ లో ఉన్న ఫర్నిచర్ తీయించవలసిందిగా. ఆదేశించినారు మరియు ఉమెన్స్ లేడీస్ హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణము వెంటనే చేపట్టినందుకు కమిషనర్ కు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు. మరి ముఖ్యంగా బీసెంట్ రోడ్ లోని ఫిష్ మార్కెట్ మొత్తం పరిశీలించి వాటికి సంబంధించిన సమస్యలను సీఈ కి,ఎస్సీ ప్రాజెక్ట్ కి పరిష్కారం చేయవలసిందిగా ఆదేశిస్తూ మరియు ఎస్టేట్ ఆఫీసర్ను , బీసెంట్ రోడ్ లోని ఉన్న ప్రధానమైన కమర్షియల్ బిల్డింగ్ ల మీద వివరణ ఇవ్వాల్సిందిగా ఎస్టేట్ ఆఫీసర్ ను వివరణ కోరి ఉన్నారు. లెనిన్ సెంటర్ నందు ఉన్న పార్కును పరిశీలించి ఏడిఎచ్ కి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీ ఎమ్ ఓ హెచ్ , ఎస్ వి ప్రాజెక్టు సి ఈ, ఇంజనీరింగ్ సిబ్బంది. శానిటరీఇన్స్పెక్టర్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 2025 డైరీ ఆవిష్కరణ



**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి క్యాపిటల్ ఆధ్వర్యంలో మినార్వా గ్రాండ్లో (పివిఆర్కి ఎదురుగా) బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 2025 డైరీ పండుగలా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన 2025-2026 సంవత్సరానికి ఆఫీస్ బేరర్ల ఇన్సులేషన్ ప్రోగ్రామ్కు సభా అధ్యక్షతగా బి ఏ ఐ రాష్ట్ర చైర్మన్ అత్తులూరి నాగమల్లేశ్వరరావు సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఛాంబరాఫ్ కామర్స్ అండ్ ఇండ్రస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి బాస్కరరావు పాల్గొన్నారు. మరో విశిష్ట అతిథి చైర్మన్- 20 పాయింట్ల అమలు కమిటీ, రాష్ట్ర చైర్మన్ లంకా దినకర్ , డాక్టర్ ఎస్.రమేష్ డైరెక్టర్ - స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డాక్టర్ ఎస్ రమేష్, బి ఏ ఐ జాతీయ ఉపాధ్యక్షుడు డి పంకజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా - నెర్డ్కో రాష్ట్ర అధ్యక్షుడు జి చక్రధర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా నూతన కమిటీని ప్రమాణస్వీకారం చేయడం జరిగినది



నూతన కమిటీలో అమరావతి సెంటర్ కి చైర్మన్గా ఎం పూర్ణచంద్రరావు,అమరావతి క్యాపిటల్ చైర్మన్గా ఎం రంగనాథ్,ప్రధాన కార్యదర్శులుగ సంయుద్దీన్ రాజా, ఎస్ సత్యనారాయణకోశాధికారులుగా కే ఎన్ వి ఎస్ ప్రసాద్ ,వైస్ చైర్మన్లుగా ఏ పి కిరణ్,ఎన్ దుర్గాప్రసాద్, త్రిమూర్తురాజు ,బి ఎస్ కే పట్నాయక్, ఎన్ రాజేష్, జాయింట్ సెక్రటరీగా ప్రభు శశాంక్, వి వెంకట్ నారాయణరాజశేఖర్ బాబు,లతో కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం అతిథులతో చేయించారు. అనంతరం2025 డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరీ స్పాన్సర్స్ వివిధ కంపెనీ వారు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఏ ఐ గత జాతీయ ఉపాధ్యక్షుడు వి వెంకటేశ్వరరావు, డి రాంబాబు, కె రమేష్ ఎస్.బి.సి.ఎఅసోసియేషన్ ని అభినందిస్తూ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులందరికీ వారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సాల్జర్ గ్రూపు ద్వారా ప్రోగ్రాం స్పాన్సర్ చేశారు.

# సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు దీపాలపాశం



**జగ్గయ్యపేట జనవరి 8 (వార్తప్రభ)**పట్టణం లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు బుధవారం దీపాలపాశం సందర్భంగా అమ్మవారికి విశేషాలంకరణ, పసుపు, కుంకుమ, చిరాసారె ఆచార్య నిష్టా గోష్టి భక్తులు సమర్పించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు భక్తులు లకు అందించారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక చర్యలు

● కృష్ణానదిలో చేపపిల్లలు విడుదల చేసిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం జనవరి 08(వార్తా ప్రభ ప్రతినిధి):-** మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోసం కృష్ణానదిలో భారీ సంఖ్యలో చేప పిల్లల్ని విడుదల చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఆయన బుధవారం గంగపుత్రులతో కలసి చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కృష్ణానదిలో మత్స్యసంపదను పుష్కలంగా పెంపొందించే క్రమంలో ప్రతి ఏడాది మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి వచ్చిన వరదల ఉధృతికి నదిలో మత్స్యసంపద ఎంత ఉందో ఇతమిద్ధంగా తెలియదన్నారు. మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. కృష్ణానది చేపలు అంటే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతారన్నారు. ఈ చేపల ఉత్పత్తి స్థానికంగా చేపల వినియోగాన్ని పెంచుతుందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన చేపలు ఆహారంగా లభిస్తుందన్నారు. తాజాగా 7.5 లక్షల చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 7.5 లక్షల చేప పిల్లలలో సుమారు 70 శాతం బ్రతుకుతాయని అన్నారు. 70 శాతం బ్రతికితే 5.25 లక్షల చేప పిల్లలు '7' నెలలలో 5.25 లక్షల కేజీలుగా ఎదుగుతాయన్నారు. దీని ద్వారా ఒక కేజీ చేప 100రూపాయలకు గాను రూ.5.25 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తద్వారా మత్స్యకార రంగంపై, చేపల వేటపై ఆధారపడిన సుమారు 5 వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద ఫిష్ మార్కెట్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. పవిత్ర సంగమం పూర్వవైభవానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీకి కూడా త్వరలో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీకి సభ్యత్వమే లేనప్పుడు ప్రత్యేకంగా రాజీనామాలు సమర్పించాల్సిన అవసరం లేదని మీడియా సోదరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్డీఏ కూటమి పాలన నచ్చి వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించి, వారంతా టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో దారుణం

## పథకం ప్రకారమే హత్య చేసిన దుండగులు





**మచిలిపట్నం జనవరి, 08:(వార్తా ప్రభ**మచిలీపట్నం మంగళవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో చిలకలపూడి పాండురంగ స్వామి గుడి దగ్గరలో ఉన్న అడపాల రవి (55) అనే వ్యక్తి పై తన నివాసం ఎదురుగా పథకం ప్రకారం హత్య చేయడానికి వచ్చిన గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి కత్తితో అత్యంత పాసవికంగా ఏడు పొట్లు పొడిచాడు. రక్తపు మడుగులో ఉన్న రవి ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు. చికిత్స



పొందుతూ మృతి చెందాడు. పక్కా ప్రణాళిక ప్రకారమే హత్య చేయడానికి గుర్తు తెలియని దండగులు కత్తి, కారంతో రవి నివాసం వద్ద రెక్కీ నిర్వహించి కాపు కాశారు. కాపు కాసే సమయంలో అక్కడే ఉన్న సీసీ కెమెరా పుటేజ్ వైరును కోసి వేసి కెమెరాలో రికార్డు అవ్వకుండా జాగ్రత్త పడ్డ దుండగులు. సేకరించిన సమాచారం మాత్రమే అడపాల రవి చిలకలపూడి పాండురంగ స్వామి గుడి వద్ద నివాసముంటున్నాడు. ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ జీవన సాగిస్తూ ఉంటాడు. ఇతనికి భార్య కొన్ని సంవత్సరాల క్రితం భార్య వదిలి ఒంటరిగా ఉంటుంది. ఒక కుమార్తె బీటెక్ చదువుకొని ప్రైవేటు ఉద్యోగం జాబు ట్రైల్స్ లో ఉంది. ఇటీవల రవి మచిలీపట్నం మండలం పోతే పల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ భార్యతో అక్రమ సంబంధం నేపథ్యంలో లారీ డ్రైవర్ రవిని హతమార్చాలని తన దగ్గర పనిచేసిన ముగ్గురు(ఇద్దరు మాజేరు గ్రామానికి చెందిన వ్యక్తులు ఒకరు పోతేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి) వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. లారీ డ్రైవర్ తన దగ్గర పనిచేసిన ముగ్గురు వ్యక్తులు బాసు రుణం తీర్చుకోవాలని ఎప్పటినుంచి ఎదురుచూస్తున్న ఈ ముగ్గురు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ముందే వేసుకున్న ప్రణాళిక ప్రకారం రెండు కత్తులు కారప్పొడితో రవి ఇంటి ఎదురుగా కాపు కాసి ఇంటి వద్ద గట్టితో పొడిచి అక్కడి నుండి పరారయ్యారు. అయితే దుండగుల వద్ద నుంచి తప్పించుకున్న రవిను బంధువులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిలకలపూడి పోలీసులు.

# మాజీ సీఎం జగన్ కు మార్కాపురం నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**తాడేపల్లి. జనవరి, 08:(వార్తా ప్రభ** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని నేడు వారి కార్యాలయంలో మార్కాపురం కు సంబంధించిన వైసిపి నేతలు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం నియోజక వర్గ వైసిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నేతృత్వంలో సి.ఏం.ను రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషిర్ అలీబెగ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్,పార్టీ నాయకులు పొరెడ్డి చెంచిరెడ్డి తదితర నాయకులు కలిశారు.



## గోపికా గీతం

(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### ఇరవై నాల్గవ పాశురం:

"అన్నివ్వులగ మళన్దాయ్! ఆడిపోట్రి
చ్చెన్రంగత్తెన్నిల్లశెత్తాయ్! తిఅల్ పోట్రి
పొన్రచ్చెగడ ముదైత్తాయ్ ! పుగళ్ పోట్రి
కన్రు కుణిలా వెఱిన్దాయ్ ! కళల్ పోట్రి
కున్రుకుడైయా వెడుత్తాయ్ ! గుణమ్ పోట్రి
వెన్రు పగైక్కెడుక్కుమ్ నిన్ కైయిల్ వేల్ పోట్రి
ఏన్రెన్రున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్
ఇన్రియామ్ వన్దోమ్ ఇర్గలో రెమ్బావాయ్."

**వివరణ:**ఓ యాదవ సాలంబనా!నాడు త్రివిక్రముడవై మూడు లోకములను కొలచిన తమ శ్రీపాదములకు శుభ మంగళం. రావణ లంకను మట్టుబెట్టిన తమ భుజ బలమునకు జయ మంగళం. సకటాసురుని తమ చిన్న పాదంతో మట్టికూల్చిన తమ కీర్తికి శ్రీ మంగళం. వత్సాసురుడై వచ్చిన రాక్షసుని వెలగ చెట్టుపై విసిరి సంహరించిన తమ విజయం నిత్య మంగళం. దేవేంద్రుని గర్వాన్ని తుడిచిపెట్టేందుకు గోవర్ధనగిరిని చిటికెన వేలితో ఎత్తి యాదవులను కాపాడిన తమ ఘనతకు సత్ మంగళం. శత్రువులను నాశనం చేసే తమ చేతిలోని వేలాయుధానికి శోభాయమంగళం. ఈ విధంగా మేము తమ విజయ గాథలను గానం చేస్తూ,తమ భాగవతమును కీర్తిస్తూ మంగళశాసనము చేస్తాము.
తమ కరుణతో మా కోరికలను నెరవేర్చండి, మా యాదవ ఆమోదా!

**సందేశం:**ఈ పాశురం దైవ కీర్తి మరియు దివ్య కార్యాలను స్మరించడానికి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 1. భగవంతుని ప్రాశస్త్యాన్ని కీర్తించడం ద్వారా భక్తి భావం మరింత బలపడుతుంది. 2. దైవ విజయ గాథల గుర్తింపు, భక్తులలో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుంది. 3. భగవంతుని మంగళశాసనము, దివ్య అనుగ్రహాన్ని పొందడానికి సాధనంగా మారుతుంది.

**భక్తుల పిలుపు:**"ఓ యాదవ ప్రభూ! మేము మీ విజయాలను స్మరిస్తూ మీ పాదాలకు కీర్తన చేస్తున్నాము. తమ దయతో మమ్మల్ని ఆశీర్వదించి, మా కోరికలను నెరవేర్చండి!"

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్ద తిరునాళ్ళ ను సమన్వయం తో విజయవంతం చేయండి.

## - ఆర్ డి ఓ కె. బాలకృష్ణ



**పెనుగంచిప్రోలు, జనవరి 8( వార్త ప్రభ )** శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళు విజయవంతానికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి అని నందిగామ డివిజన్ ఆర్ డి ఓ,కె,బాలకృష్ణ అన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారముగా విరాజిల్లుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్లు మహోత్సవాలు ఫిబ్రవరి 11 తేదీ నుండి 15 తేదీ,వరకుజరుగ నుండి ఐదు రోజులు జరుగు పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలు విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, అలాగే 11 వ తేదీ జరుగు శ్రీ గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ కళ్యాణం జరుగ నుండి కావున అధికారులు అందరూ సమ న్వయం తో పని చేయాలని ఆర్ డి ఓ.కె బాలకృష్ణ ఆలయ కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్ లు కోరారు. బుధవారం అమ్మవారి సత్రాలు వద్దనున్న కళ్యాణ మండపంలో పలు శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా తిరునాళ్ల లో జరుగు ప్రధాన ఘట్టాల సమయంలో శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు,ముందస్తుగా ప్రణాళిక రూపొందించి తిరునాళ్ళ విజయవంతానికి కృషి చేయాలని వారు కోరారు, వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగ్గు జాగ్రత్త లుప్రభుత్వ అధికారులు ఆలయ అధికారులు తీసుకోవాలి అని తెలిపారు, ఈ సమావేశంలో లో నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి శీను,తాసిల్దార్ శాంతిలక్ష్మి, ఆలయ ఈ ఈ రమా,చైర్మన్ శ్రీనివాసరావు,స్థానిక ఎస్ఐ అర్జున్ పలు శాఖల అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జే యం జె జూనియర్ మహిళా కళాశాలలో సైన్ స్పేర్ కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్ జనవరి, 08:(వార్తా ప్రభ** జే యం జె జూనియర్ మహిళా కళాశాలలో సైన్ స్పేర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి దంపతులు చేత ప్రారంభోత్సవం జరిగింది. అనంతరము ఎగ్జిబిషన్ను అధ్యంతం తిలకించి విద్యార్థులను అభినందించడం జరిగింది.

# శ్రీ రామానుజం జయంతి రోజున గణిత దినోత్సవ వేడుకలు



**కళ్యాణదుర్గం: జనవరి, 08:(వార్తా ప్రభ**కళ్యాణదుర్గం పట్టణంలోని ఉన్నత పాఠశాల (నార్త్)లో బుధవారం శ్రీ రామానుజం జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎం గాయత్రిబాయి మాట్లాడుతూ గణితం వ్యక్తిగత జీవితంలో ఎంతో ఉపయోగమని, ఆర్థిక సంబంధమైన అంశాలలో గణిత శాస్త్రం ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థులు రూపొందించిన గణిత శాస్త్ర ప్రయోగాలు, నమూనాలు ఆకట్టుకున్నాయి.

# ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం తూట్లు

## -వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ జనవరి 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యభద్రతకు తూట్లు పొడుస్తోందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. అదే వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్య అవసరాలు తీర్చడమే లక్ష్యంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు. దేశమంతా కోవిడ్ మహమ్మారితో ఇబ్బందులు పడుతుంటే... ఏపీ ప్రజలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి పూర్తిస్థాయి భరోసాని కల్పిస్తూ.. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, 108, 104 సర్వీసుల పెంపు, ఆరోగ్య ఆసరా వంటి కార్యక్రమాల ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందించినట్లు చెప్పారు. వైఎస్సార్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీ పథకంలో ప్రొసీజర్లను ఏకంగా 3,257కి పెంచి.. ఐదేళ్లలో 45.10 లక్షల మందికి ఉచిత చికిత్స కోసం రూ.13,471 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్సలు జరిగిన 24.59 లక్షల మందికి కోలుకునే సమయంలో వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద రూ.1,465 కోట్ల మేర సాయం అందించినట్లు వివరించారు. అలాగే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షలు నుంచి రూ. 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కోటిన్నర కుటుంబాలకు ఆపద్బాంధవి అయిన ఆరోగ్యశ్రీ పథకానికి వెచ్చిస్తున్న మొత్తంలో కోత విధించడానికి.. బీమా పద్ధతిలో పథకాన్ని అమలు చేసేందుకు చూస్తున్నారని మల్లాది విష్ణు విమర్శించారు. ఇందులో



భాగంగా ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవలను ట్రస్ట్ పద్ధతిలో కాకుండా ఇన్సూరెన్స్ విధానంలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.

**నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు**పేదలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా నెట్ వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో కూటమి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని మల్లాది విష్ణు ఆరోపించారు. 2019 లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న పెండింగ్ బిల్లులన్నింటినీ అప్పటి ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం నేడు బకాయిల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఫలితంగా గత వైసీపీ ప్రభుత్వంలో ఎంతోమంది నిరుపేదలకు పునర్జన్మను ప్రసాదించిన నెట్ వర్క్ ఆస్పత్రులు నేడు జీవశ్చవాలుగా మారాయని పేర్కొన్నారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వంలో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను తేవాలన్న సంకల్పంతో రూ.8,500 కోట్లతో 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టగా.. వైఎస్ జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందన్న దుగ్ధతో మెడికల్ కాలేజీలను అమ్మేస్తూ నిరుపేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో..**ఎన్టీఆర్ జిల్లాలో 93 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులు ఉండగా.. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యాప్తంగా 1,93,796 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా రూ.443.90 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు మల్లాది విష్ణు చెప్పారు. విజయవాడ నగరంలో 83,045 మందికి అక్షరాల రూ. 183.28 కోట్ల విలువైన వైద్య సేవలు పూర్తి ఉచితంగా అందించినట్లు వెల్లడించారు. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సెంట్రల్ పరిధిలో 2,243 మందికి 12 కోట్ల ఒక లక్షా 46 వేల 91 రూపాయలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయగా.. 211 మందికి 3 కోట్ల 41 లక్షల 56 వేల 720 రూపాయలకు సంబంధించి ఎల్ఓసి పత్రాలను అందించినట్లు చెప్పారు. అలాగే జీజీహెచ్ లో పారిశుద్ధ్యం మరీ అధ్వాన్నంగా తయారైందని మండిపడ్డారు. తమ హయాంలో మూడు పూట్ల శానిటేషన్ పనులు జరిగేవని.. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క పూట చేయడమే గగనంగా మారిపోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి బాధ్యత తీసుకోవాలని మల్లాది విష్ణు కోరారు. వైద్య సేవలను ఇన్సూరెన్స్ విధానంలో కాకుండా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ పద్ధతిలోనే కొనసాగించవలసిందిగా సూచించారు. అలాగే నెట్ వర్క్ ఆస్పత్రులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది: ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్

**కాకినాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయలు త్వరలో చెల్లిస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడలో నాల్గవ రోజు స్వర్ణోత్సవాలు రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బకాయిల విషయం తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం త్వరలో వీటిని చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. జల జీవన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.21 వేల కోట్లు రాష్ట్రానికి మంజూరు చేస్తే , గత ప్రభుత్వం వాటిని సక్రంగా ఖర్చుపెట్టి వినియోగించలేక పోయిందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వ వచ్చిన తర్వాత పరిశ్రమలు,రాష్ట్ర అభివృద్ధి సరవేగంతో జరుగుతోందన్నారు. భవిష్యత్తులో అందరికీ మంచి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ ఎత్తున పరిశ్రమలు రానున్న ఆయన చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం రావడంలో యూటీఎఫ్ ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. యుటిఎస్ స్వర్ణోత్సవాలు లాంటి ఉపాధ్యాయ పండుగలు జరగటం ఈ సమాజానికి ఎంత అవసరమన్నారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి నివేదిస్తూ విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేసే తత్వం యుటిఎఫ్ ప్రత్యేకతని పేర్కొన్నారు. యుటిఎఫ్ నిబద్ధతతో పనిచేసే ఒక్కటి ఉపాధ్యాయ సంఘమని ఆయన అభినందించారు. స్వర్ణోత్సవాలు జరుగుతున్న కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీబీ తిరుపాణ్యం మాట్లాడుతూ కళాశాల ప్రాసస్త్యాన్ని వివరించారు. 140 సంవత్సరాలు చరిత్ర కలిగిన రాష్ట్రంలో రెండవ అతిపెద్ద ప్రభుత్వ కళాశాలని చెప్పారు. ఇందులో చదువుకున్న విద్యార్థులు 67 దేశాల్లో వివిధ ఉన్నత శ్రేణుల్లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్,మోడల్, పంచాయతీ రాజ్, కస్తూరిబా పాఠశాలు ఇలా రాష్ట్రంలో అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలు ఒకే విద్యా గొడుగు కిందకు తెచ్చేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిల కోసం యుటిఎఫ్



కార్యచరణ తీసుకుందని చెప్పారు. ఫిబ్రవరి 17 నుంచి కార్యక్రమాలు మొదలు పెడతామన్నారు. దీనికోసం ఫిబ్రవరి 2న విజయవాడలో ఒక సమయాత్తక సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తర్వాత ఉత్తరాంధ్ర, గోదావరి,ద్వారా ఉత్తర రాయలసీమ,దక్షిణ రాయలసీమల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఒకటి నుంచి ఐదు వరకు ప్రాథమిక పాఠశాలలో ఉండాలని,అవసరమైతే ఎల్ కేజీ, యూకేజీలను కూడా వీటిలో నిర్వహించాలని యుటిఎఫ్ పక్షాన తీర్మానించారు. మప్రాథమిక విద్యాభ్యాసం మాతృభాషలో జరగాలని తీర్మానంలో పేర్కొన్నారు.ఉన్నత పాఠశాలలో రెండు మాధ్యమాల్లో బోధన కొనసాగించాలన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సాంకేతిక స్పృహ పెంపొందించాలన్నారు. అనంతరం రాష్ట్రంలో 26 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో జిల్లాల వారీగా విశ్లేషణ జరిపి చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. భవిష్యత్ కార్యాచరణను, కర్తవ్యాలను రూపొందించారు.ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.నగేష్, టి. చక్రవర్తి మాట్లాడుతూ నాలుగవ రోజు అప్రతిహతంగా జరిగిన స్వర్ణోత్సవాలకి సహకరించిన ప్రజాసంఘాలకు,వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ప్రసాదరావు, చిలుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక:** యుటిఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక బుధవారం సీనియర్ నాయకులు జి .ప్రభాకర్ వర్మ ఎన్నికల అధికారిగా ఏకగ్రీవంగా జరిగింది.రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా కె. శ్రీనివాసరావు,అధ్యక్షులుగా ఎన్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కె. సురేష్ కుమార్, ఏఎన్ కుసుమ కుమారి,ప్రధాన కార్యదర్శిగా కె.ఎస్.ఎస్ ప్రసాద్, కోశాధికారిగా ఆర్.మోహన్ రావు, 15 మంది రాష్ట్ర కార్యదర్శులతో నూతన కమిటీ ఏర్పడింది. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా టిఏస్ఎన్ఎల్ మల్లేశ్వరరావు,ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులుగా కె.సురేష్ కుమార్, ప్రచురణాల కమిటీ చైర్మన్ గా యం. హనుమంతరావు, కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులుగా కె. శ్రీనివాసరావు, అధ్యయన కమిటీ అధ్యక్షులుగా పి.బాబు రెడ్డి తో పలు సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు.నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ మహాసభలు ఘనంగా నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి కార్యకర్తలను అభినందించారు.రాష్ట్ర స్థాయిలో సభ్యత్వం జనరల్ ఫండ్ అధికంగా వసూలు చేసిన శాఖలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సభలో పలు కొత్త పుస్తకాలను ఆవిష్కరించారు. నాలుగు రోజులుగా అనేక సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించిన ఉపాధ్యాయ బృందాలకు బహుమతులు అందించారు. సి.పి.ఎస్ రద్దు, 117 జీ.వో రద్దు, ప్రాథమిక పాఠశాల వ్యవస్థ 1-5 తరగతులు పునరుద్ధరణ,ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియాలు కొనసాగించాలి,ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి, ఉపాధ్యాయులకు ప్రమోషనులు కల్పించాలి,12వ నూతన వేతన సవరణ సంఘం నియమించాలి, ఐ.ఆర్ ( మధ్యంతర భృతి) వెంటనే చెల్లించాలి,ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి,యాప్స్ భారం తగ్గించాలి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి, నూతన విద్యా విధానం రద్దు,కామన్ సర్వీస్ రూల్స్ సాధన, జూనియర్ లెక్చరర్స్ ప్రోమోషన్లు ఇవ్వాలి అని,మున్సిపల్ టీచర్ల, ట్రైబుల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం, ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి అని సుమారు 15 తీర్మానాలు చేశారు. ఏకగ్రీవంగా సభ ఆమోదించింది.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్ద తిరునాళ్ళ ను సమన్వయం తో విజయవంతం చేయండి - ఆర్ డి ఓ. కె. బాలకృష్ణ



**పెనుగంచిప్రోలు,జనవరి 8 (వార్తాప్రభ) :** శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళు విజయవంతానికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి అని నందిగామ డివిజన్ ఆర్ డి ఓ,కె,బాల కృష్ణ అన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారముగా విరాజిల్లుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవం విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆర్ డి ఓ.కె బాలకృష్ణ ఆలయ కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్ లు కోరారు. బుధవారం అమ్మవారి సత్రాలు వద్దనున్న కళ్యాణ మండపంలో పలు శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తిరునాళ్ల లో జరుగు ప్రధాన ఘట్టాల సమయంలో శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు, ముందస్తుగా ప్రణాళిక రూపొందించి తిరునాళ్ళు విజయవంతానికి కృషి చేయాలని వారు కోరారు, వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగ్గు జాగ్రత్త లుప్రభుత్వ అధికారులు ఆలయ అధికారులు తీసుకోవాలి అని తెలిపారు,ఈ సమావేశంలో లో నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి శీను,తాసిల్దార్ శాంతిలక్ష్మి, ఆలయ ఈ ఈ రమా,చైర్మన్ శ్రీనివాసరావు,స్థానిక ఎస్ఐ అర్జున్ పలు శాఖల అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్



**పెనుగంచిప్రోలు,జనవరి 8 (వార్తాప్రభ) :** మండలకేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని పడమర బజారు లోని జమ్మి శెట్టు సెంటర్ లో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.మండల రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మండల తహసీల్దార్ శాంతి లక్ష్మీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను బుధవారం ప్రారంభించారు,క్యాంప్ నందు రక్తదాతలు 33 మంది తమ రక్తం ను అందించారు,రక్తదానం ప్రాణదానం తో సరి అని దాతలు రక్త దానం చేశారు,జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున డా.మదన్ మోహన్ టీం రక్తం ను దాతల నుండి సేకరించారు. పాత్రికేయుడు యశ్వంత్ గౌడ్ కూడా 6వ సారి రక్త దానం చేయగా పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు.మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ పచ్చిపులుసు చంద్రశేఖర్, కో కన్వీనర్ రామకృష్ణ లు సహకారం అందించారు,

## బంటుమిల్లి ఎలక్ట్రికల్ నూతన కమిటీ ఏర్పాటు



**కృత్తివెన్ను,జనవరి 8 (వార్తాప్రభ) :** కరోనా కాలంలో నిలిచిపోయిన ఎలక్ట్రికల్ యూనియన్ సమావేశాలు బుధవారం తంటిపూడి రాజశేఖర్ అధ్యక్షతన పునః ప్రారంభం అయ్యాయి. మరియు నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా లంకదాసుల అజయ్ గోష్ కార్యదర్శి గా పోగోలు రవి కోశాధికారిగా తంటిపూడి రాజశేఖర్ గౌరవ అధ్యక్షులుగా మాజేటి శివ శ్రీనివాసరావు ను ఎన్నుకున్నారు మరియు నెంబర్స్ గా పోనాల బసవయ్య సుధాకర్ అమృత రాజు ఈదనాని, కొరగంటి ప్రసాద్ యంపాసతీష్ పరసా సాయికుమార్ ని వీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 40సంవత్సరాల క్రితం బంటుమిల్లిలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ స్థాపించిన సీనియర్ ఎలక్ట్రికల్ మేస్త్రి వంగల రాజు కి నూతన కమిటీ వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వంగల రాజు మాట్లాడుతూ యూనియన్ స్థాపించిన దగ్గర నుండి ఎంతోమంది కార్మికుల కష్టాలు చూసి ఉన్నానని కొన్నింటిని నిర్మూలన వేశామని యూనియన్ అంటే కార్మికుల హక్కులు కాపాడుకునే ఒక ఆయుధం అని యూనియన్ ని బలోపేతం చేసి యువత ముందుకు తీసుకుపోవాలని అందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలియజేశారు. యూనియన్ పలు నాయకులు మాట్లాడుతూ కరోనాకాలంలో నిలిచిపోయిన ఎలక్ట్రికల్ సమావేశాలు మళ్లీ పునః ప్రారంభం అవ్వడం చాలా సంతోషంగా ఉందని యూనియన్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే ఎటువంటి విరోధములు వివాదాలు లేకుండా కార్మికులందరూ కలిసికట్టుగా ఐక్యమక్యంగా ఉండాలని వారి కోరారు. యూనియన్ సంబంధించిన ఐడీ కార్డ్స్ లేనివారు లేబర్ ఆఫీసులో అప్లికేషన్ పెట్టుకోవాలని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో వీరితో పాటు కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి తదితర ఎలక్ట్రికల్ కార్మికులు పాల్గొన్నారు

## కందాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**చేవెళ్ల,జనవరి 8 (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలము, కందాడ గ్రామం ఆంజనేయస్వామి ఆలయం లో స్వామియే శరణమయ్యప్ప శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శ్రీ శ్రీ పాండు గురు స్వామి మరియు శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలో భేరి రామచందర్ యాదవ్ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో నలభై ఒక్క రోజు మండల పూజలు చేసి అయ్యప్ప స్వాములు ఎంతో భక్తి శ్రద్ధలతో శబరి ఇరుముడి కాలినడకన మరియు వాహనాల ద్వారా స్వామివారిని దర్శించుకుని తరిస్తారన్నారు. అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. మరియు హనుమంతు యాదవ్ బాబు యాదవ్ శీను యాదవ్ నవీన్ యాదవ్ గోపాల్ యాదవ్ శీను యాదవ్ మరియు శ్రీ దాసాంజనేయ సన్నిధానం స్వాములు సమక్షంలో జరగడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి మరియు కాలయాదయ్య, కావలి రవీందర్ యాదవ్ మరియు కురువ మల్లేష్ శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అంజలి సత్యనారాయణ యాదవ్, శ్రీ వెంకటేశ్వర బోర్వెల్ మోటార్ ప్రొప్రైటర్ కావలి కృష్ణ యాదవ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, బేరి యాదయ్య యాదవ్, బేరి భీమయ్య యాదవ్, భేరి కృష్ణ యాదవ్, భేరి చంద్రశేఖర్ యాదవ్, కావలి సురేష్ యాదవ్ రావడం జరిగింది. అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున కన్నె స్వాములు ,గంట స్వాములు గల స్వాములు గురు స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు యువజన నాయకులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించినారు.

## శబరిమల యాత్రలో విషాదం..

**● గుండెపోటుతో చల్లపల్లి భక్తుడు కేరళలో మృతి.**



**చల్లపల్లి: అవనిగడ్డ,జనవరి 8 (వార్తాప్రభ) :** శబరిమల యాత్రలో విషాదం చోటుచేసుకుంది. చల్లపల్లి నివాసి ఆకుల నాగ విజయ్ బాబు(40) కేరళ రాష్ట్రంలోని శరంగుత్తి ప్రాంతంలో గుండెపోటుతో మృతిచెందాడు.చల్లపల్లి నుండి ఈనెల 6న ఇరుముడి ధరించి శబరిమల వెళ్ళిన విజయ్ బుధవారం గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు కేరళ నుంచి సమాచారం అందింది.మోపిదేవి మండలం పెదప్రోలు మృతుని స్వగ్రామం కాగా చల్లపల్లిలో నివాసముంటూ రైస్ మిల్లులో పనిచేస్తున్నాడు. విజయ్ మృతి సమాచారంతో నివాస ప్రాంతం చల్లపల్లి, స్వగ్రామం పెదప్రోలులలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## భారీ గంజాయి పట్టివేత

**● 200 కేజీల గంజాయి రెండు కార్లను స్వాధీన పరుచుకున్న సబ్ డివిజన్ పోలీసులు ● పోలీసు తనిఖీలలో కార్లను వదిలి పరారైన నిందితులు**





**నందిగామ,జనవరి 8 (వార్తాప్రభ) :** డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో పనిచేస్తున్నామని విజయవాడ రూరల్ డిసిపి కెఎం మహేశ్వరరాజు తెలిపారు.విజయవాడ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు రావడిన సమాచారం మేరకు కీసర టోల్ ప్లాజా, గట్టు భీమవరం టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా 200 కేజీల గంజాయిని తరలిస్తున్న రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్టు నందిగామ ఎసిపి ఏసిపి తిలక్ తెలిపారు. బుధవారం స్థానిక ఏసీపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పట్టుబడిన గంజాయి మరియు కారులను మీడియా ముందు ఏసీపి తిలక్ ప్రవేశపెట్టారు. నందిగామ రియల్ ఎస్టేట్ ప్రాంతంలో వదిలి వెళ్ళిన కారులో 120 కేజీల గంజాయి మరియు గౌరవరం పొలాల్లో వదిలి వెళ్ళిన కారులో 80 కేజీలు గంజాయిని స్వాధీన పరుచుకున్నట్టు ఏసీపి తెలిపారు. రెండు కార్లను వదిలి వెళ్ళిన నిందితుల కోసం పోలీస్ అధికారులు నాలుగు టీములుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టినట్టు డి సి పి మహేశ్వర రాజు తెలిపారు. ఈ సమావేశంలో నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చ, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, చందర్లపాడు ఎస్సై దుర్గ మహేశ్వరరావు, నందిగామ ఎస్సై అభిమన్యు,జగ్గయ్యపేట ఎస్సై వెంకటేశ్వరరావు, చిల్లకల్లు,వత్సవాయి, పెనుగంచిప్రోలు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మమతల పందిరి అధ్వర్యం లో 9 న సంక్రాతి సంబరాలు





**హనుమాన్ జంక్షన్,జనవరి 8 (వార్తాప్రభ) :** గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కొత్త తరాలకు తెలిజేసేందుకు సంక్రాతి సంబరాలు నిర్వహిస్తున్నామని మమతలపందిరి సేవా సమితి అధ్యక్షులు లంక రమేష్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర కృష్ణా జిల్లా మరియు మమతలపందిరి సేవా సమితి సంయుక్త అధ్వర్యం లో యువజన వారోత్సవాల్లో భాగంగా ఈనెల తొమ్మిదవ తారీఖున వీరవల్లి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దగ్గర సంక్రాతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గం లకు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని, ముగ్గుల పోటీలు వంటి వివిధ రకాలైన ఆటల పోటీలు, అలాగే మమతల పందిరి అధ్వర్యం లో గత సంవత్సరం సీమంతం జరుపుకున్న మహిళల చిన్నారులకు భోగిపళ్లు కార్యక్రమాలు, మమతల పందిరి సేవా సమితి కుట్టు శిక్షణ లో ఉన్న మహిళలు స్టిచ్చింగ్ చేసిన వస్త్రాల ప్రదర్శన జరుగుతాయని అని లంక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని, అందరు పాల్గొని జయప్రదం చేయాలని అని, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 95815 11257 సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా చక్రవర్తి



**కాకినాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర యూటిఎఫ్ కమిటీ లోకి మన కాకినాడ జిల్లా నుంచి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన టి.వి.జి.జి.ఆర్.చక్రవర్తి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనారు. రాష్ట్ర కమిటీలోకి కార్యవర్గ సభ్యులుగా సి.హెచ్.వి.రమణ,సోనీ ఎన్నుకోబడినారు. సుదీర్ఘ కాలం మన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో, ప్రస్తుత కాకినాడ జిల్లాలో యూటిఫ్ సంఘంలో, జేఏసీ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘంలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఈ ముగ్గురికి ఉన్న కారణంగా రాష్ట్ర కమిటీ వీరి సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఈ ముగ్గురిని జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగేష్, సూరిబాబు,యూటిఎఫ్ సీనియర్ నాయకులు ప్రభాకర వర్మ, ఐ.ప్రసాదరావు, టి.అన్నారాం,పలివెల వీరబాబు,జిల్లా యూటిఫ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## పెనుగంచిప్రోలులో జూదాలు, కోడి పందాలు

**● నియంత్రించే శక్తి అధికారులకు లేదా....? అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు**





**పెనుగంచిప్రోలు,జనవరి 8 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండు గ సందర్భంగా పెనుగంచిప్రోలు లో జూదాలు, కోడి పందాలు నియంత్రించే శక్తి ప్రభుత్వ అధికారులకు ఉందా, అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు,సంక్రాంతి పండుగ కు జూదాలు, కోడి పందాలు, నిర్వహించెందు కు నిర్వహ కులు ముమరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు ,5 రోజుల క్రితమే పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున మామిడి తోటల్లో వున్న ఏసీ పంక్షన్ హాల్స్ అద్దెకు తీసుకున్నారు, మామిడి తోటల్లో కోడి పందాలకు, అవసరం అయిన బరులు ఏర్పాట్లు చేస్తున్నారు, జూదాం నిర్వహణ, 5 లక్షలు అద్దె చెల్లించి ఏ సి పంక్షన్ హాల్స్, పందాలకు వచ్చినవారు నాలుగు రోజుల పాటు వుండే విదంగా సుమారు 110 ఏసీ గదులను ముందస్తు గా అడ్వాన్స్ చెలించి నట్లు తెలుస్తుంది,అదనంగా గదులు లభ్యత లేకపోవడం తో ఏసీ పంక్షన్ హాల్స్ నే 3 లక్షలకు అడ్వాన్స్ బుకింగ్ చేశారు, మొత్తం గా ఒకే ప్రాంతం లో మూడు బరుల తో కోడి పంధాలు,రెండు ఏసీ పంక్షన్ హాల్స్ లో జూదాలు,ఆడేందుకు ముందస్తు ప్రణానికలు రూపొందుతున్నాయి,మరోవైపు పోలీసులు, మండల ప్రభుత్వ అధికారులు కోడి పందాలు జూదాలు, నిర్వహిస్తే చర్యలు తీసుకుంటా మని ప్రకటన లు చేస్తున్నారు, అవితే పెనుగంచిప్రోలు లో కోడి పంధాలు, జూదాలు, నియంత్రించే శక్తి పోలీసుల కు ప్రభుత్వ అధికారులకు ఉందా అని ప్రశ్నిస్తూన్న మండల ప్రజలు..? ఏమి జరుగుతుంది వేసి చూదాం..!

## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు కి టి. జె. పి. యస్. కళాశాల యన్.యస్.యస్ విద్యార్థిని ఎంపిక.



**విజయవాడ, జనవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల జాతీయ సేవా పథకం వాలెంటర్ షేక్ జాస్మిన్ ( డిగ్రీ ద్వితీయ సంవత్సరం ) ఈ నెల 14 వ తేది నుండి 21 వరకు కర్ణాటక రాష్ట్రం లో గుల్బర్గా విశ్వ విద్యాలయంలో జరిగే ఇంటిగ్రేషన్ శిబిరం లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె. వి. బ్రహ్మం విద్యార్థినిని అభినందించారు. ఇటువంటి ప్రత్యేక శిబిరాలను వాలెంటీర్స్ వినియోగించుకోవాలని, అక్కడ ఇచ్చేటువంటి శిక్షణ లో లలిత కళలు,సంస్కృతి,ప్రేరణాత్మక మైన తరగతుల లో శిక్షణ, సామాజిక పరమైన అంశాలు, వ్యక్తిత్వ వికాసంలో ఏ విదంగా ముందుకు వెళ్ళాలి, దేశాభివృద్ధిలో యన్. యస్. యస్. విద్యార్థుల పాత్ర ఏవిధంగా ఉండాలి వివిధ అంశాలలో ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలియచేశారు.శిబిరానికి ఎంపికైన విద్యార్థినిని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్ మరియు నాగ సుందరం లు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె. వి. సుధీర్ కుమార్, జాతీయ సేవా పథకం రెండవ విభాగ కార్యక్రమ నిర్వహణ అధికారి ఆర్ జయ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల మండల స్థాయి నోడల్ టీం ఏర్పాటు: ఎం ఇ ఓ రాం బాల సింగ్

**హనుమాన్ జంక్షన్, జనవరి 8 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి మచిలీపట్నం ఆదేశాల మేరకు రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని మానిటరింగ్ చేయుటకు మండల స్థాయి నోడల్ టీంను ఏర్పాటు చేయబడిందని మండల విద్యాశాఖాధికారి రామ్ బాల సింగ్ తెలిపారు. నోడల్ టీం నందు సభ్యులుగా మండల విద్యాశాఖాధికారి- మరియు మండల విద్యాశాఖాధికారి- 2 ఇద్దరు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ టీం లో ఇద్దరు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ క్రింది వారిని బాపులపాడు మండలంలో ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల నోడల్ టీమ్ గా ఎన్నిక చేసినట్లు మండల విద్యాశాఖాధికారి తెలిపారు. రాం బాల సింగ్ ,మండల విద్యాశాఖాధికారి-1 బి సురేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి-2 తోట వెంకట నాగేశ్వరరావు , కాంప్లెక్స్ చైర్మన్ జెడ్పిహెచ్ఎస్ బాపులపాడు కొమ్మా విజయ్ , కాంప్లెక్స్ చైర్మన్ జెడ్ పి హెచ్ ఎస్,వేలేరు దారపురెడ్డి భాస్కరరావు , స్కూల్ అసిస్టెంట్ (సోషల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రేమల్లె ఎం రమణ గోపాల్ , స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వీరవల్లి లు నియమితులైనట్లు ఎం ఇ ఓ తెలిపారు.

## విజయీభవ..





**గన్నవరం,జనవరి 8 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్చంద సేవా సంస్థ గన్నవరం వారి ఆధ్వర్యంలో గన్నవరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభా పురస్కారాలు 6,7,8,9, తరగతులు విద్యార్థులకు మొదటి స్థానము మరియు ద్వితీయ స్థానము సాధించిన విద్యార్థులకు 1000 రూపాయలు నగదు బహుమతి ప్రశంసా పత్రము మెమొంటో ద్వితీయ స్థానం వారికి 500 రూపాయలు నగదు మరియు ప్రశంసా పత్రములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దావాజీ గూడెం, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు గన్నవరం, జడ్పీహెచ్ఎస్ బాలురు గన్నవరం, జడ్.పి.హెచ్.ఎస్ గొల్లనపల్లి, జడ్పీహెచ్ఎస్ సూరంపల్లి , డాక్టర్ బి ఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాల, వీరపనేని గూడెం మరియు జడ్పీహెచ్ఎస్ వీరపనేని గూడెం లలో పురస్కారాల అందజేయు కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణమూర్తి కార్యదర్శి కర్రావరప్రసాద్ సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు, మానవతా విద్యా డైరెక్టర్ సయ్యద్ లాల్, సభ్యులు గన్నే వెంకట్రావు, పలగాని శివాజీ మరియు వడ్లమూడి వెంకటేశ్వరరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా - ఏపీ ఎన్జీజీవోస్





**విజయవాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక బందరు రోడ్డు లోని ఆర్ అండ్ బి బిల్డింగ్ లోని 5వ అంతస్తులో ఏపీ ఆర్ అండ్ బి మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీజీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేవి శివారెడ్డి నూతనం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ ఎ విద్యా సాగర్ కు ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు హాజరైన కేవి శివారెడ్డి ఎ విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయలకు పెండింగులో ఉన్న బకాయిలను చెల్లించాలని పిఆర్సి కమిషన్ నియమించాలని హెచ్ఓడి లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అన్నారు. గతంలో ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు జీ ఓ లు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదన్న విషయాన్ని గుర్తుచేసామన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను మంజూరు చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరామన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు చాలా నష్టపోయారని ఆయన గుర్తుచేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు తలచుకుంటే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమవుతారని అందుకు నిదర్శం గత ప్రభుత్వంపై లక్ష మంది ఉద్యోగ ఉపాధ్యాయులతో బిఆర్టిస్ రోడ్డులో చేసిన పిఆర్సీ ఉద్యమమేనని ఆయన గుర్తుచేశారు. ఏ ప్రభుత్వం ఉన్నకుడా ఉద్యోగుల పక్షాన బాధ్యత రహితంగా వ్యవహరిస్తే నిలదీయాల్సిన బాధ్యత కూడా సంఘాలపై ఉందన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు అవసరాల కొరకు ప్రభుత్వం దగ్గర దాచుకున్న డబ్బులు సైతం ఏమయ్యాయో తెలియని పరిస్థితి ఎదురైందన్నారు. చివరకు మేము దాచుకున్న డబ్బులు తీసుకోవడానికి పెట్టుకున్న జీపీఎఫ్ బిల్లులు కూడా చెల్లించని పరిస్థితి ఆరోజున ఉందన్నారు. ఏదైనా సంఘటితంగా పోరాడితేనే అనుకున్నవి సాదించగలుగుతామని సంఘం అంటే కలయిక అని, సంఘాలు అంటే తీసివేతని ఆయన అన్నారు. ఉద్యోగుల పట్ల కొంతమంది కావాలనే దుష్ప్రచారం చేస్తూన్నారని, ఉద్యోగ ఉపాధ్యాయుల జీతలకే రాష్ట్ర బడ్జెట్ మొత్తం తినేస్తూన్నారని విమర్శించడం తగదన్నారు. ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు వారిదిగా ఉంటూ ప్రజలకు సేవాలందిస్తున్నారని అన్నారు. రాత్రి 8 అవుతున్నాకుడా ఆఫీసులలోనే ఉండి పనులు పూర్తిచేసుకుని ఇళ్ళకు వెళ్లున్నారన్నారని ఆయన తెలిపారు. ఈనాడు ఉద్యోగులు రిటైర్మెంట్ అయితే ఉద్యోగులకు వచ్చే ప్రయోజనాలకంటే బీపీ షుగర్ లను ఎక్కువుగా తీసుకెళుతున్నారన్నారు. అనంతరం కె.వి శివారెడ్డికి విద్యాసాగర్ కు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఏపీ ఆర్ అండ్ బి మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి మునికేశవులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామమోహన్ రావు, ఏపీ ఎన్జీజీఓస్ సంఘం క్యాపిటల్ సిటీ అధ్యక్షులు నాగభూషణం ఏపీ ఎన్జీజీఓస్ రాష్ట్ర సంఘం సభ్యులు రాజ్యలక్ష్మి,, జానకి, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, ఏపీ పీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రావు, ఆర్ అండ్ బి, ఆర్టీఓ, ఏపీ పీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అలరించిన రంగవల్లుల పోటీలు



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రెండ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ధూళిపాళ్ల శేషగిరి అమ్మ కొడాలి విజయభారతి స్మారక రంగవల్లుల పోటీలు బుధవారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ సంఘమిత్ర అధ్యక్షురాలు ఉప్పలపాటి ఝాన్సీ లక్ష్మి విశిష్ట అతిథిగా వాసవి క్లబ్ వనిత వెధర్భపురి అధ్యక్షురాలు చలువాది లక్ష్మీ సురేఖ లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయాల పరిరక్షణకు రంగవల్లుల పోటీలు ఎంతగానో తోడ్పడతయన్నారు కనుమరుగవుతున్న పండుగలు ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలియ చెప్పేందుకు వీటిని ప్రతి ఏట నిర్వహించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ కన్వీనర్ డిఆర్‌బి ప్రసాద్ వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదే మోహన్ బాబు, గ్రంథాలయ అధికారి బేరం వెంకటరమణ, గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ, కార్యదర్శి మామిళ్ళపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కోశాధికారి చలవాది మోహన్ రావు, లైన్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు ఉప్పలపాటి సతీష్, తారకరామా వాకర్స్ క్లబ్ నాయకులు మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిలేకల్ & టిసిఎస్ కంపెనీ ఇంటర్వ్యూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు..




**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల నందు జనవరి నెలలో వివిధ తేదీలలో జరిపిన మిలేకల్ కంపెనీ మరియు టిసిఎస్ జరిపిన ప్రాంగణ ఇంటర్వ్యూ ఎంపికలో భాగంగా, మిలేకల్ కంపెనీ జరిపిన ప్రాంగణ ఇంటర్వ్యూలో ఆదిత్య డిగ్రీ కళాశాల, గుడివాడ నందు బోడావుల అశ్విని అనే విద్యార్థి 5.5 లక్షల వార్షిక ఆదాయం తో ఎంపికయ్యారు మరియు 11 మంది విద్యార్థులు 2.2 లక్షల వార్షిక ఆదాయం తో టిసిఎస్ కంపెనీ జరిపిన ప్రాంగణ ఇంటర్వ్యూ లో ఎంపిక అవ్వడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లితండ్రులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిత్య అంటేనే ఉద్యోగాలు, ఆదిత్య డిగ్రీ కళాశాల లో చేరిన విద్యార్థులు అందరూ ఒక చేత్తో పట్టా మరియు ఇంకొక చేత్తో ఎంపిక పత్రాలను తీసుకొనివెళ్తారు అని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం ,అధ్యాపకులు, ఎట బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి పెద్ద తిరునాళ్ళ ను సమన్వయం తో విజయవంతం చేయండి - ఆర్ డి ఓ కె. బాలకృష్ణ



**పెనుగంచిప్రోలు,జనవరి 8 (వార్తాప్రభ) :** శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళు విజయవంతానికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి అని నందిగామ డివిజన్ ఆర్ డి ఓ,కె,బాలకృష్ణ అన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారముగా విరాజిల్లుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలు ఫిబ్రవరి 11 తేదీ నుండి 15 తేది,వరకుజరుగ నుంది ఐదు రోజులు జరుగు పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలు విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, అలాగే 11 వ తేదీ జరుగు శ్రీ గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ కళ్యాణం జరుగ నుంది కావున అధికారులు అందరూ సమ న్వయం తో పని చేయాలని ఆర్ డి ఓ.కె బాలకృష్ణ ఆలయ కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్ లు కోరారు. బుధవారం అమ్మవారి సత్రాలు వద్దనున్న కళ్యాణ మండపంలో పలు శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా తిరునాళ్ల లో జరుగు ప్రధాన ఘట్టాల సమయంలో శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు,ముందస్తుగా ప్రణాళిక రూపొందించి తిరునాళ్ళు విజయవంతానికి కృషి చేయాలని వారు కోరారు, వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగ్గు జాగ్రత్త లుప్రభుత్వ అధికారులు ఆలయ అధికారులు తీసుకోవాలి అని తెలిపారు,ఈ సమావేశంలో లో నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి శీను,తాసిల్దార్ శాంతిలక్ష్మి, ఆలయ ఈ ఈ రమా,చైర్మన్ శ్రీనివాసరావు,స్థానిక ఎస్ఐ అర్జున్ పలు శాఖల అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో జనసేన మరింత బలోపేతం..

● జనసేన అధ్యక్షుడు బూరగడ్డ శ్రీకాంత్



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ సమక్షంలో నందివాడ మండలం నుంచి బెజ్జవరపు ప్రసాద్, బెజ్జవరపు నాగమణి, సానా ప్రసాద్ ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో సుమారు 50 మందికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ జనసేన పార్టీ గ్రామ స్థాయి లో కూడా పార్టీ మరింత బలోపేతం చేస్తామని తెలియచేసారు. తొలుత పార్టీ లోకి వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, బుడమ రాజు, గుండు వెంకట్రావు వై. శ్రీనివాస రావు, షరీఫ్, నరసయ్య, వెంకటేష్, భాను, తోట వెంకటేష్ మరియు వీరమహిళ సౌమ్య పాల్గొన్నారు.

# తాడేపల్లి వారి ధర్మసత్రం వారి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవములు

**మచిలీపట్నం,జనవరి 8 (వార్తాప్రభ) :** నగరంలోని పోర్టు రోడ్డులో గల తాడేపల్లి వారి ధర్మసత్రంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మసత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం, శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ధర్మసత్రం ట్రస్ట్ బోర్డు ప్రెసిడెంట్ తాడేపల్లి వెంకట నాగ మురళీకృష్ణ తెలియజేశారు. గురువారం నాడు జగన్మోహిని అలంకారము, పూజాకార్యక్రమాలు అనంతరం తీర్థప్రసాదాల వినియోగము జరుగును. శుక్రవారం రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీ జీవన్ముక్తి ప్రదాయినీ అమ్మవారికి పూజా కార్యక్రమము నిర్వహించబడును. కావున భక్తులందరూ ముక్కోటి ఉత్సవాలలో పాల్గొని తరించవలసిందిగా కోరుతున్నాము.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము, గుడివాడలో వైభవముగా ముత్యాల హారతుల కార్యక్రమం..





**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** స్థానిక పాటి మీద (జగన్నాధపురం) లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములలో భాగంగా ముత్యాల హారతి సందర్భంగా శ్రీ విల్లి పుత్తూరు నుంచి శ్రీ ఆండాళమ్మవారికి శేష వస్త్రము పూలదండ మరియు చిలక తీసుకుని వేద పండితులు రైల్వే స్టేషన్ వద్ద గల దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్, ప్రస్తుత సంవత్సర వార్షిక ధనుర్మాసకర్త చలసాని ఇందిరా రమణారావు ఇంటి వద్ద నుండి మేళతాళములతో గోవింద నామస్మరణతో కోలాటం నృత్యములతో అంగరంగ వైభవోపేతముగా గొప్ప ఊరేగింపుగా వేదమంత్రోచ్చరణలను నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసి శ్రీ గోదా అమ్మవారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లకు నిర్వహించేది ముత్యాల హారతుల కార్యక్రమాన్ని అత్యంత వైభవముగా నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు జగన్మోహన్ రావు, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇ.ఓ గోపాలరావు మాట్లాడుతూ ఆలయం నిర్మించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మరియు ఆండాళ్ గోష్టి సభ్యుల ద్వారా ధనుర్మాస మహోత్సవములు 50 సం॥ పాటుగా అత్యంత వైభవోపేతముగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సందర్భంగా ఈ సంవత్సర వార్షిక ధనుర్మాస మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు యావన్మంది విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గోపాలరావు కోరారు.

# విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని అందరూ గుర్తించాలి !



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** విశ్వబ్రాహ్మణ వంశీయులకే కాకుండా సమాజంలోని అన్ని రకాల వృత్తుల వారికి ఉపయుక్త మైన పని ముట్లను అందజేసిన సృష్టికర్త విశ్వకర్మ భగవానుడు అందరికీ పూజనీయుడని విశ్వ సృష్టి చారిటబుల్ సేవా ట్రస్ట్ చైర్మన్ డా. చింతాడ బ్రహ్మానంద రావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం, గుడివాడ పట్టణ విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథి గా ప్రసంగించారు. స్థానిక వీర బ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం లో జరిగిన సభకు సంఘ అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా క్యాలెండర్ ను విడుదల చేస్తున్నామన్నారు. వంశీయులందరికీ ఈ సంవత్సరం సర్వ శుభాలు కలగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవిరి శంకర్ నాథ్, గౌరవాధ్యక్షులు వంగిపురపు వీర రాఘవా చారి ప్రధాన కార్యదర్శి డా.పి శ్రీను బాబు, వి. రవి సుధాకర్, కోశాధికారి కె.అర్జున ప్రసాద్ కవి ఆముదాలపల్లి గోవర్ధనా సిగశ్రయులి, అరసవల్లి నాగాచారి, పౌరోహితులు కవులూరు వర ప్రసాద్, దేవస్థాన ప్రతినిధులు పామర్తి రాజారావు, యలమర్తి కోటేశ్వర రావు గాయని చోడవరపు రూప, గాయకుడు శనగపాటి నాగేశ్వరరావు మరియు విశ్వబ్రాహ్మణ సంఘీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అమరావతి క్యాపిటల్ ఛైర్మన్‌గా "మాటూరి రంగనాధ్"



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) అమరావతి క్యాపిటల్ సెంటర్ ఛైర్మన్ గా గుడివాడ అమ్మ కన్‌స్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాధ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నాగమల్లేశ్వరరావు ప్రకటించారు. విజయవాడ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. అమరావతి క్యాపిటల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్ సత్యన్నారాయణ, కోశాధికారిగా కెపి కిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్, రాజేష్, సంయిక్త కార్యదర్శిగా వి. వెంకట నారాయణ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాటూరి రంగనాధ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం పరిశ్రమకు కలిసి వచ్చే అంశంగా మారిందన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతం అయితే భవన నిర్మాతలకు మరింత మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని సమస్యలు స్థిరాస్తి రంగాన్ని వెంటాడుతున్నాయని, నారెడ్కో, క్రెడాయ్ వంటి ఇతర అసోసియుషన్లతో కలిసి వీటి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, మంత్రి నారాయణ ఇప్పటికే స్థిరాస్తి సమస్యల పరిష్కారం కోసం ఎంతో చేస్తున్నారని అభినందించారు.

# ఖోఖో వరల్డ్ కప్ చీఫ్ రిఫరీగా ప్రసాద్



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** న్యూఢిల్లీలో ఈ నెల 13 నుంచి జరిగే మొట్టమొదటి ఖో ఖో వరల్డ్ కప్ కు చీఫ్ రిఫరీగా గుడివాడ పట్టణానికి చెందిన రాష్ట్ర ఖోఖో సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్ మడకా ప్రసాద్ ను నియమిస్తూ జాతీయ ఖోఖో సమాఖ్య సమాచారం అందించిందని రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి ఎం. సీతారామిరెడ్డి తెలిపారు. ప్రసాద్ ఇప్పటికే ఏషియన్, సౌత్ ఏషియన్, జాతీయ క్రీడల్లో ఖోఖో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. మడకా ప్రసాద్ అంతర్జాతీయ పోటీలకు రిఫరీగా నియమితం కావడంతో గుడివాడ అధికార, అనధికార ప్రముఖులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ముగ్గులు, సాంప్రదాయ పిండివంటల పోటీలు..



**గుడివాడ,జనవరి 8 (వార్తాప్రభ) :** సంక్రాంతి సంబరాలలో భాగంగా గుడివాడ విద్యావికాస్ లో చిన్నారుల మాతృమూర్తులకు ముగ్గులు మరియు సాంప్రదాయ పిండివంటల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో చిన్నారుల మాతృమూర్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల ఆకృతులతో చూపరులను మైమరపించే రంగులతో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా ఆకర్షణీయంగా అద్భుతతమైన రీతిలో రంగవల్లులను తీర్చిదిద్దారు. అలాగే సాంప్రదాయ పిండివంటలు అరిసెలు, బూరెలు, రవ్వలడ్డులు, జంతికలు, పులిహోర, గారెలు మొదలగువాటిని ఎంతో రుచికరంగా తయారుచేసుకు వచ్చి ప్రదర్శించారు. మాతృమూర్తులు బి.కృష్ణవేణి, బి. గౌతమి, యమ్. నాగమణి, ముగ్గుల పోటీలలో మరియు యమ్.నాగమణి, యస్.హారిక, ఐ.ఆనూష పిండివ ంటల పోటీలలో విడివిడిగా ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో విద్యావికాస్ డైరెక్టర్స్ ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు, చిన్నారుల తల్లిదండ్రులు, విద్యావికాస్ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి విజయవాడ వారి కోర్టులో**
**ఇ.పి. నెం. 86/2019 ఇన్ ఓ.ఎస్. నెం. 1480/2014**

బిట్వీన్ :-
దేసు సత్యనారాయణ ... డిక్రీ హెూల్డర్/వాది
మరియు
మల్లెమూడి శ్రీకాంత్ ... జడ్జిమెంట్ డెటార్/ప్రతివాది

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు సదరు జడ్జిమెంట్ డెటార్/ప్రతివాది అయిన మల్లెమూడి శ్రీకాంత్ గారికి చెందిన ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 03-02-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి సమక్షములో వేలం జరుపబడను. కావలసిన వారు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీ కోర్టు వారి సమక్షములో వేలంపాట పాడుకొనవచ్చును (వేలం షరతులకు లోబడి). షెడ్యూలు : కృష్ణా జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో దస్తావేజు నెం. 3439/2008గా ది. 17-11-2008వ తేదీన రిజిస్టర్ అయిన తనఖా దస్తావేజు దాఖలా ఖాళీ నివేశన స్థలమైన విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామ అర్.ఎస్.నెం. 84/3 మరియు 84/4లో చేరిన 193.6 చ.గ.ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు : నాగమోతు అచ్చమ్మ గారి స్థలం, దక్షిణం : బజారు, పడమర : 12 అడుగుల రోడ్డు, ఉత్తరం: మల్లెమూడి అరుణ కుమారి గారి ఆస్తి.

డిక్రీ హెూల్డరు విలువ : రూ. 15,48,800/-
అమీనా విలువ : రూ.13,00,000/-
మార్కెట్ విలువ : రూ. 17,81,120/-
వేలం జరుగు తేది : 03-02-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఒగ్గు గవాస్కర్, ఒగ్గు సుజాత
న్యాయవాదులు
5వ లైన్, న్యూ అయోధ్యనగర్, విజయవాడ-03.
సెల్ : 92481 44399

08-01-2025

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**G.W.O.P. No. 78/2024**

(మైనర్లు అయిన సింగనపూడి సరిత A/a 15 సం.లు., సింగనపూడి దీపిక A/a 13 సం.లు., సింగనపూడి కరుణ్ కల్యాణ్ A/a 11 సం.లు.,)

Between :-
నిమ్మకూరి వెంకట సుబ్బారావు ... పిటీషనర్
మరియు
సింగనపూడి వెంకట స్వామి ... రెస్పాండెంట్

To
సింగనపూడి వెంకటస్వామి, S/o. సూరి బాబు,
R/o. డోర్ నెం. 9/124-1, పైడమ్మ గుడి దగ్గర, కొత్తపేట,
పెడన మండలం.

పై నెంబరు O.P. లో పిటీషనరు మైనర్లు అయిన (1) సింగనపూడి సరిత (2) సింగనపూడి దీపిక (3) సింగనపూడి కరుణ్ కల్యాణ్ లకు గార్డియన్‌గా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ పై నెంబరు పిటీషనును పిటీషనర్ దాఖలు చేసి యున్నాడు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల ది. 29-01-2025 న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 29-01-2025
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
సోడిశెట్టి బాలాజీరావు
పిటీషనరు తరఫున న్యాయవాది
మచిలీపట్నం.

మచిలీపట్నం.
08-01-2025

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188